




తీర్పు నేడే

- నిరీక్షణకు తెర

- అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే
- ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- తొలుత పోస్టల్ బ్యాలెట్లు, ఆపై ఈవీఎంలు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- పోలీసు పహారాలో నరసరావుపేట
- సీసీ కెమెరాలు.. డ్రోన్‌లతో నిఘా





కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బాలాజీ లత్కర్, ఎస్పీ మాలికా గార్గ్



కౌంటింగ్ హాల్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బాలాజీ లత్కర్, కౌంటింగ్ పరిశీలకులు

అభ్యర్థుల భవితవ్యం తేలిపోయే సమయం వచ్చేసింది. ఈవీఎంల్లో నిక్షిప్త మైన ఓటరు తీర్పు నేడు వెలువడ నుంది. దీని కోసం అభ్యర్థులు.. ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. పోలింగ్ హింసతో జిల్లాను దేశంలోనే సమస్యాత్మక మైనదిగా ఎన్నికల సంఘం గుర్తిం చింది. జిల్లాలో పరిస్థితులపై ఎన్నికల సంఘం అధికారులు ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు. మొత్తం మీద ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్‌ను విజయ వంతంగా పూర్తిచేసేందుకు అధికా రులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కౌం టింగ్ కేంద్రం వద్ద 155 సీసీ కెమెరాలు, డ్రోన్లు నిరంతర నిఘాలో ఉంటాయి. అన్నింటినీ కంట్రోల్ రూంకు అనుసం ధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉంది.

వినుకొండ రోడ్డులో పోలీసు పికెట్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పల్నాడు జిల్లాకు సంబంధించి నరసరావుపేట మండలం కాకాని వద్ద ఉన్న జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలకు దాదాపు కిలోమీటరు వరకు భారీ భద్రత చర్యలు చేపట్టారు. కౌంటింగ్‌ను పురస్కరించుకొని నరసరావుపేటను పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. రాత్రి నుంచి వినుకొండ రోడ్డులో ట్రాఫిక్ మళ్లించారు. వినుకొండ, అద్దంకి వెళ్లే వాహనాలను దారి మళ్లించారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. 5 వరకు మద్యనిషేధం విధించారు. విజయోత్సవ ర్యాలీలు, సభలను నిషేధిం చారు. జిల్లాలో పోలీసు 30యాక్టును కట్టుదిట్టంగా అమ లు చేస్తున్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా పూర్తయ్యేలా అభ్యర్థులు.. వారి అనుచరులు, రాజకీయ పార్టీలు సహక రించాలని జిల్లా యంత్రాంగం కోరింది. జిల్లా అంతటా పోలీసుశాఖ కఠిన ఆంక్షలు విధించింది. వీటిని ఎవరైనా ఉల్లంఘిస్తే తీవ్రచర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ హెచ్చరించింది. నరసరావుపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో పోలీసు పికెట్‌లు ఏర్పాటు చేశారు. అభ్యర్థుల ఇళ్లు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద పోలీ సు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పట్ట ణాలు, మండల కేంద్రాల్లో దుకా ణాలను మూయించి వేశారు. పట్టణాల్లో కర్ఫ్యూ వాతావ రణం నెలకొంది. పోలీసు చర్యలతో జనసంచారం లేక ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.

అదనంగా 20 కంపెనీల పోలీసు బలగాలు

పోలింగ్ హింస జిల్లాలో పెద్దఎత్తున జరిగిన నేప థ్యంలో కౌంటిగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడాన్ని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్ ప్రతిష్టాత్మకంగా స్వీకరించారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎస్పీ, ఏఎస్పీ స్థాయి వారిని జిల్లాకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. కేంద్ర పోలీసు బలగాలు 20 కంపెనీల వరకు జిల్లాకు అదనంగా తరలించారు. సాయుధ పోలీసులు ఇప్పటికే పట్టణాల్లో కవాతు నిర్వహించి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి కలు జారీ చేశారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. హింస రహిత పోలింగ్ నిర్వహణే ధ్యేయంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం.. పోలీసుశాఖ సకల చర్యలు చేపట్టారు. ఉదయం 8 గంటల కల్లా కౌంటింగ్ ప్రారంభం అవు తోంది. సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.



నిర్మానుష్యంగా నరసరావుపేటలోని ప్రధాన రహదారి

ఎమ్మెల్యే పిన్నెల్లికి బిగ్ షాక్

- కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని సుప్రీం ఆంక్షలు



నరసరావుపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాచర్ల ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. మంగళవారం జరగ నున్న ఓట్ల లెక్కింపుకు వెళ్లరా దంటూ పిన్నెల్లిని ఆదేశిం చింది. పిన్నెల్లి బాధి తుడు, పాల్వాయి గేటు పోలింగ్ కేం ద్రం తెలుగుదేశం పార్టీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు సోమవారం విచారించి ఆదేశాలు జారీ చేసింది. తనకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి ప్రాణహాని ఉందని, పిన్నెల్లికి 6 వరకు హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయాలని కోరుతూ శేషగిరిరావు రెండు పిటిషన్లను దాఖలు చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో పిన్నెల్లి తనపై దాడి చేశాడని తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు కూడా పిన్నెల్లి హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ దాఖలు చేశాడు. ఆధా రాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూలంగా అధికా రులు వ్యవహరించా రని పిటిషన్లో తెలిపారు. ఈ అం శాలన్నీ హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముం దస్తు బెయిల్ ఇచ్చిందని పిటిషన్‌లో తెలి పారు. తీవ్ర ఘటనలైనా బెయి ల్ మంజూరు చేయడంపై ఆం దోళన వ్యక్తం చేశారు. శేషగిరిరావు దాఖలు చేసిన రెండు పిటీషన్లపై విచారించిన సుప్రీంకోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది. పిన్నెల్లిని అరెస్టు చేయ వద్దని హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వు లను సుప్రీం కోర్టు తప్పు పట్టింది. ఈవీ ఎం ధ్వంసం కేసులో పిన్నెల్లి కి ఉపశమనం కల్గించి హైకోర్టు తప్పు చేసిందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభి ప్రాయపడింది.

ఎమ్మెల్యే పిన్నెలి కదిలికలపై నిఘా

- సుప్రీంకోర్టు తీర్పుతో అప్రమత్తమైన పోలీసులు

నరసరావుపేట, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): మాచర్ల ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ఓట్ల లెక్కింపుకు వెళ్లరా దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నరస రావుపేటలో పిన్నెల్లి కదిలికలపై నిఘా ఉంచారు. రెడ్డినగర్ సమీపంలోని కొత్తగా ఏర్పాటు చేసిన రియల్ వెంచర్‌లో వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ నివాసం ఉంటున్నాడు. ఈ ఇంటిలోనే పిన్నెల్లి ఉంటు న్నాడు. పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ 6 వరకు ఎస్పీ కార్యా లయంలో సంతకం చేయాలన్న షరతు విధించింది. ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎస్పీ కార్యాల యంలో సంతకం చేసేందుకు కూడా బందోబస్తుతో తీసుకు వెళ్లేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి తరుపున కౌంటింగ్ ఏజెం ట్లుగా నియమించిన వారంతా రాత్రి ఆయ నను కలసివెళ్లారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ లత్కర్

ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలె క్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ బాలాజీ లత్కర్ తెలి పారు. జేఎన్‌టీయులోని లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఇక్కడే జిల్లాలో అన్ని నియోజక వర్గాల పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక కౌంటింగ్ హాలు మొత్తం 15 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశాం. అన్ని కౌంటింగ్ హాల్స్‌లో ఇనుప మెష్‌లతో పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ హాళ్ల లో ఏసీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్లేందుకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశామన్నారు. ఆ మార్గాల్లో సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ సిబ్బందితో భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 155 సీసీ కెమెరాలు, డ్రోన్లు నిరంతర నిఘాలో ఉంటాయని ఆయన వివరించారు. అన్నింటినీ కంట్రోల్ రూంకు అను సంధానం చేశామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉందని తెలిపారు. లెక్కింపు కేంద్రం వద్ద గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పోలీస్ సూపరింటెండెంట్, ఏఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతోపాటు కేంద్రా బలగా లతో బందోబస్తు నిర్వహిస్తున్నట్టు తెలిసారు. అదనం గా కేంద్ర బలగాలు జిల్లాకు వస్తున్నాయని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరించే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అరెస్టు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు వచ్చే సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల పరిశీల కులు రవిశంకర్ శర్మ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను నిష్పక్ష పాతంగా, నిర్భయంగా, ప్రశాంతంగా దీక్షతో చేపట్టాలని పేర్కొన్నారు.

క్షణక్షణం.. ఉత్కంఠ



- కొన్ని గంటల్లో జాతకాలు వెల్లడి
- నేటి ఫలితాలపైనే అమరావతి భవితవ్యం
- కూటమి నేతల్లో గెలుపు ధీమా
- వైసీపీ వారిలో ఓటమి భయం
- పందేల రాయుళ్ల గుండెల్లో గుబులు

గుంటూరు, జూన్3(ఆంధ్రజ్యోతి): గత మూడు వారాలుగా ఈవీఎంలలో భద్రంగా ఉన్న రాష్ట్ర భవిష్యత్తు మరికొన్ని గంటల్లో వెల్లడి కానుంది. టీవీల ద్వారా ఎప్పటికప్పుడు ఫలితాలను తెలుసుకునేందుకు అన్ని వర్గాల ప్రజానీకం ఉత్కంఠతో ఎదురుచూస్తోంది. అం దరూ తమ వ్యాపకాలను మంగళవారం పక్కన పెట్టి శెల వు దినంగా భావిస్తూ ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తెలుసుకునేందుకు వేచి చూస్తున్నారు. అలాగే కోట్లలో పందేలు వేసిన బెట్టింగ్ రాయుళ్ళ గుండెల్లో రైళ్ళు పరిగె త్తుతున్నాయి. కొందరు పందెం రాయుళ్ళైతే తమ వద్ద నగ దు లేకపోవటంతో స్థలాలను, పొలాలను కూడా తాకట్టు పెట్టి బెట్టింగ్‌లు పెట్టారు. సోమవారం కూడా పందేల పరంపర కొనసాగుతూనే ఉంది.

ఇక ఇప్పటికే వెలువడిన అత్యధిక సర్వేలతో కూటమి నేతలతో పాటు కూటమి తరపున పందేలు పెట్టిన బెట్టింగ్ రాయుళ్ళలో కూడా గెలుపు ధీమా కనిపిస్తోంది. మంగళవా రం మధ్యాహ్నం 12 తరువాత సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కూటమి అభ్యర్థుల్లో కూడా సోమవా రం నుంచి గెలుపు ధీమా మరింత మెరుగైంది. కేంద్రం లోనూ రాష్ట్రంలోను ఎన్‌డీఏ కూటమిదే విజయం అనే రీతి లో ఇంచుమించు అన్ని సర్వేలు వెల్లడి కావటం ఇందుకు కారణం. ఇక వైసీపీ నేత లు పోలింగ్ జరిగిన మరుసటి రోజు నుంచే డీలా పడిపోయారు. ఓటమిని వారు ముం దుగానే గమనించటం మూలంగానే తమ అనుయాయు లు ఎవరినీ కూడా వైసీపీ తరుపున పందేలు వేసేందుకు పురమాయించలేకపోయారు. అందువల్లే కూటమి తరపున పందేలు వేసేందుకు అనేక మంది ముందుకు రాగా వైసీపీకి అనుకూలంగా బెట్టింగ్ పెట్టేందుకు ఒకరో ఇద్దరో ముందుకు రావటం జరిగింది. అది కూడా కోసు పందేలకే పరిమితమయ్యారు. కూటమి అభ్యర్థులు రెండు రూపా యలు పెడితే వైసీపీ తరపున రూపాయి పందేలు ఎక్కు వగా జరిగాయి. ఇక కౌంటింగ్ సమయం ఆసన్నం అవటం తో మరికొన్ని గంటల్లో తాము అధికారానికి దూరం కాబోతున్నామని ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఫలితాల ను ముందుగా గ్రహించిన కొందరు ఉన్న తాధికారులు వైసీపీ నేతల ఫోన్లు ఎత్తటం మానేశారు. ఇప్పటివరకు సలాం కొట్టిన పోలీసులే లాఠీలు ఝళిపిం చేందుకు సిద్ధ మవుతున్న పరిస్థితి నెలకొంది.

అమరావతి భవితవ్యం తేలేది నేడే...

సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతి వెలుగులను మసక బారేటట్లు చేసి ఆఖరికి భూములను త్యాగం చేసిన రైతులపై సైతం లాఠీలు ఝు ళిపించే స్థాయికి వెళ్ళిన విషయం తెలిసిందే. నవ్యాంధ్ర ప్రదేశ్ తొలి సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనకు అను గుణంగా రూపుదిద్దుకుంటున్న రాజధానిపై అక్కసుతో అ మరావతి పేరునే చెరిపేయాలని ఈ ఐదేళ్ళుగా ఎన్నో ప్ర యత్నాలు చేశాడు. ఒక వైపు చంద్రబాబు హయాంలో నిర్మితమైన అసెంబ్లీ భవవాన్ని, సచివాలయ భవనాలను వాడుకుంటూనే అమరావతిని కూల్చే ప్రయత్నం చేశాడు. దీని ప్రభావం ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉంది. అందువల్లే ఈ ప్రాంత ప్రజలు ఎంతో కసితో ఓటు వేశా రు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క సీటు కూడా వైసీపీ కి రాదనే అంచనా వేసి కొందరు ఆ పందేలు కూడా వేశా రు. కొన్ని గంటల్లో వెలువడే ఫలితాలపైనే అమరావతి భ వితవ్యం ఆధారపడి ఉంది. తిరిగి చంద్రబాబు సీఎం అ య్యే పక్షంలో మొదటగా ఆయన అమరావతిపైనే దృష్టి సారించనున్నారు. కేంద్రంలో కూడా ఎన్‌డీఏనే అధికారం లోకి వస్తుండటంతో తిరిగి అమరావతిపై ఆశలు అందరికి చిగురిస్తున్నాయి.

సాగుకు సన్నద్ధం

- రైతన్నలను పలకరించిన తొలకరి చినుకులు
- దుక్కిదున్ని విత్తనాలు నాటేందుకు సిద్ధమౌతున్న రైతులు



విత్తనాలు నాటేందుకు ఎడ్ల జతతో అరక దున్నుతున్న రైతు

దాచేపల్లి, జూన్ 3: నైరుతి రుతుపవనాల రాకతో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు విత్తనాలు నాటేందుకు పంటలను సాగుచేస్తున్నారు. సోమవారం దాచేపల్లి మండలంలో ఒక్కరోజే 500 ఎకరాలలో పత్తి విత్తనాలను సాగుచేశారు. అదేవిధంగా కంది, జూట్, జొన్న వంటి అపరాల పంటలు కూడా సాగుచేశారు. ఈ ఏడాది రైతులు ప్రధాన వాణిజ్య పంటలైన పత్తి, మిరప పంటల సాగుకన్నా అపరాల పంటలైన పొగాకు వంటి పంటల సాగుపై దృష్టి సారించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పంట మార్పిడి విధానం కావాలని పదే పదే రైతులకు తెలియజేశారు. వీటికి తోడుగా పంట మార్పిడి విధానం లేక పత్తి, మిరప పంటలనే సాగు చేయడం ద్వారా భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుంది. అంతేకాకుండా చీడపీడల తాకిడి గణనీయంగా పెరగడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించాల్సి వస్తుంది. తద్వారా పంటలకు పెట్టుబడి పెరుగుతుంది. భూసారం తగ్గడం, క్రిమికీటకాల దాడులు ఎక్కువ కావడంతో పంట దిగుబడి తగ్గడంతో పాటు నాణ్యత లేకపోవడంతో ధర కూడా తక్కువగా వుంటుంది. దీంతో రైతులు ప్రతి ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో వుంచుకున్న రైతులు నష్టాలను బరాయించే శక్తిలేక ఈ ఏడాది అపరాల పంటలు పొగాకు ఇతర వాణిజ్య పంటలు బొప్పాయి వంటి పండ్ల రకాల సాగుపై దృష్టి పెట్టారు.

నకిలీ విత్తనాలతో బెడద.. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలను సాగుచేద్దామన్నా నకిలీ విత్తనాల బెడద రైతులను మరింత భయాందోళనకు గురి చేస్తుంది. పంట తొలిదశ నాటి నుండే నకిలీలతో ప్రా రంభం కావడం రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తుంది. పత్తి, మిరప సచివాలయాల్లో కూడా నకిలీలు రావడంతో రైతులు పత్తి, మిరప సాగు అంటేనే భయపడే పరిస్థితికి వచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పత్తి, మిరప పంటల సాగు సగానికి సగం తగ్గుతుందని రైతులు చెబుతున్నారు.



విత్తనాలు నాటుతున్న మహిళలు

మాచర్ల మండలంలో 60.8 మిమీ వర్షం

మాచర్లటౌన్ : వరుణుడు కరుణించడంతో వాతావ రణం చల్లబడింది. వరుసగా అధిక ఉష్ణోగ్రతలు నమో దవుతున్న తరుణంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు మాచర్ల నియోజకవర్గ పరిధిలో భారీ వర్షం పడింది. మాచర్ల పట్టణ, మండల పరిధిలో 60.8 మి.మీ.లు, దుర్గిలో 30.8మి.మీలు, వెల్దు ర్తిలో 32.0 మి.మీలు, రెంటచింతలలో 45.6 మి.మీ.లు వర్షపాతం నమోదైంది. ఇప్పటి వరకు వేసవితాపంతో ఉన్న ప్రజలకు ఈ వర్ష ఉపశమనం కలిగించింది. పొలాలు పదునెక్కడంతో రైతులు దుక్కులు దున్నుకు నేందుకు సమాయత్తమవుతున్నారు. పశుగ్రాసం కొరత తీరినట్లయింది.

సత్తెనపల్లి: నైరుతీ రుతుపవనాలు రైతన్నలకు చల్లని కబురు మోసుకు వచ్చాయి. ఖరీఫ్ పంటల సాగుకు కీలకమైన నైరుతీ రుతుపవనాలు ఇప్పటికే కేరళలో ప్రవేశించి వర్షాలు కురుస్తు న్నాయి. సత్తెనపల్లి నియో జకవర్గంలోనూ సోమవారం ఉదయం వర్షం కురిసింది. దీంతో రైతులకు సాగుపై ఆశలు చిగురించాయి. వ్యవ సాయ పనులు ప్రారంభించటానికి సిద్ధమవుతున్నారు.



క్లీంకారకు కల్కి టీమ్ గిఫ్ట్స్

విడుదల తేదీ దగ్గర పడడంతో 'కల్కి 2898 ఏ.డీ' చిత్ర బృందం ప్రచారం జోరు పెంచింది. ప్రమోషన్స్‌లో భాగంగా స్టార్ కిడ్స్‌కు గిఫ్ట్‌ను పంపిస్తోంది. ఇటీవలే ఈ గిఫ్ట్ రామ్‌చరణ్, ఉపాసనల కూతురు క్లీంకారకు చేరాయి. ఆ బహుమతుల్లో బుజ్జి-భైరవ స్టిక్కర్స్, బుజ్జి క్యారెక్టర్ బొమ్మ, టీషర్ట్‌లు ఉన్నాయి. ఆ గిఫ్ట్‌తో ఆడుకుంటున్న క్లీంకార ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఉపాసన.. కల్కి టీమ్‌కు కృతజ్ఞతలతో పాటూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ ప్రచారంలో భాగంగా త్వరలోనే మరింత మంది సెలబ్రిటీల పిల్లలకూ ఈ గిఫ్ట్ అందుతాయట. కాగా, అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా మూవీ 'కల్కి 2898 ఏ.డీ' ఈ నెల 27న విడుదల కానుంది. ప్రభాస్ హీరోగా నటించిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌కు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీలతో కూడిన భారీ తారాగణం ఇందులో నటించారు. వైజయంతీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించిన ఈ చిత్రం మహా భారతంతో మొదలై క్రీస్తు శకం 2898లో పూర్తయ్యేలా, మొత్తం ఆరు వేల ఏళ్ల సంవత్సరాల వ్యవధిలో జరిగే కథగా తెరకెక్కింది.

హిలేరియస్ ఎంటర్‌టైనర్



అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్ల, సుస్మితా ఛటర్జీ, సత్య ముఖ్య పాత్రలు పోషించిన ఈచిత్రం 'వాట్ ది ఫిష్'. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో విశాల్ బెజవాడ, విశాల్ బెజవాడ నిర్మించారు. 'ఇదొక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హిలేరియస్ ఎంటర్‌టైనర్. ఇటీవల విడుదల చేసిన నిహారిక కొణిదెల, వెన్నెల కిశోర్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.' అని దర్శక నిర్మాతలు చెప్పారు. వివిధ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/CWjbW6W లో చదవండి.

అటు రజనీకాంత్.. ఇటు ఎన్టీఆర్




తమిళ చిత్రరంగ సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం హిమాలయ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. తన ఆధ్యాత్మిక యాత్రలో భాగంలో కేదార్‌నాథ్, బద్రీనాథ్ దేవాలయాలను సందర్శించిన రజనీకాంత్ ఇప్పుడు అక్కడున్న సాధువులను కలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఓ సాధువుతో ఆధ్యాత్మిక విషయాలు చర్చిస్తూనే తన సినిమాల ముచ్చట్లు కూడా వివరించారు. ప్రస్తుతం 'వెట్టియాన్‌'లో నటిస్తున్నాను. నా వర్క్ పూర్తయింది. మిగిలిన నటీనటుల మీద చిత్రీకరణ జరుగుతోంది. విజయదశమి సందర్భంగా అక్టోబరు పదిన ఆ సినిమా విడుదల చేయాలనుకుంటున్నారు. నా కొత్త సినిమా 'కూలీ' షూటింగ్ ఈ నెల పదిన ప్రారంభమవుతుంది. ఈ సినిమాలకు లోకేశ్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తారు' అని ఆ సాధువుకు చెప్పారు రజనీకాంత్. జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న 'దేవర పార్ట్ 1' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అదే రోజున రజనీకాంత్ సినిమా కూడా వస్తుండడంతో ఈ రెండు చిత్రాల మధ్య పోటీ తప్పదంటున్నారు సినీ పరిశీలకులు. అయితే రజనీకాంత్ చిత్రం విడుదల తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ రెండు చిత్రాల మధ్య పోటీ ఉంటుందా లేదా అని తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే!

థ్రిల్లర్స్ ఇష్టపడే వారికి నచ్చేలా సత్యభామ



థ్రిల్లర్ చిత్రాల స్పెషలిస్ట్‌గా పేరు తెచ్చుకున్నారు సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల. సినిమాకు ఆయన ఇచ్చిన సంగీతం కంటే అందులోని నేపథ్య సంగీతంతోనే పాపులరైన శ్రీచరణ్.. తాజాగా మ్యూజిక్ అందించిన చిత్రం 'సత్యభామ'. కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించగా.. నవీన్‌చంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. ఈ నెల 7న సినిమా విడుదలవుతున్న సందర్భంగా ఆయన చిత్ర విశేషాలను మీడియాతో ముచ్చటించారు.

"నేను కేవలం థ్రిల్లర్ మూవీస్‌కే ఎక్కువ వర్క్ చేస్తానని అందరూ అభిప్రాయపడుతుంటారు. కానీ నాకు అన్ని రకాల సినిమాలకు సంగీతం అందించడం ఇష్టం. ఈ సినిమాలో మొత్తం ఐదు పాటలుంటాయి. అవి వేటికవే భిన్నంగా ఉంటూ.. అందరినీ ఆకట్టుకుంటాయి. థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ చిత్రం చాలా బాగా నచ్చుతుంది. ఇందులోని ట్విస్ట్‌లు అదిరిపోతాయి. ఒక పోలీసాఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. కాజల్‌కు ఇది పర్ఫెక్ట్ కమ్‌బ్యాక్ సినిమా అవుతుంది. ఇందులోని యాక్షన్ ఎపిసోడ్స్ థియేటర్స్‌లో సినిమాను చూసే ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తాయి. పోరాట ఘట్టాల్లో ఆమె డూప్ లేకుండా చేశారు. కాజల్ కెరీర్‌లోనే ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉంది. డైరెక్టర్ సుమన్ ఈ సినిమాను తన మేకింగ్‌తో మరో స్థాయికి తీసుకెళ్లారు" అని చెప్పారు.

యూత్‌ను ఆకట్టుకుంటుంది



యదార్థ సంఘటనల ఆధారంగా.. యూత్ ఆడియెన్స్‌కు మెప్పించేలా తెరకెక్కిన చిత్రం 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143'. శ్రీనాథ్ పులకరం ఈ టీనేజ్ లవ్ డ్రామాకు దర్శకత్వం వహించగా, భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మించారు. ప్రణవ్ ప్రీతమ్, షాజ్ఞశ్రీ వేణున్, రామ్ పటాస్, తేజగౌడ్ ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ నెల 21న సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనాథ్ పులకరం మాట్లాడుతూ "ఇందులోని లవ్‌స్టోరీ ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా ఉంటుంది" అని చెప్పారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ "ఈ సినిమా యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది" అని అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్:కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: నిఖిల్ సురేంద్రన్, సంగీతం: కార్తీక్ రోడ్రిగజ్.

దిక్సూచి
DIKSUCHI



గ్లోబలైజేషన్ ప్రక్రియ ఊపందుకున్న తరవాత ముఖ్యంగా రెండు వేల సంవత్సరం నుంచి ఐటీ రంగం మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. మధ్యలో రెండుసార్లు తలెత్తిన మాంద్యం ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగమే కాకుండా హై పెయిడ్‌గా ఉండడంతో సంబంధిత చదువులకు డిమాండ్ అధికంగా ఉంది. బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) కొంతకాలంగా ఎదురులేని కోర్సుగా మారింది. ఈ నేపథ్యంలో సదరు కోర్సుకు తోడు ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతున్న ఐటీ రంగంపై ఎన్ఐటి రాయపూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ **ఎన్.వి.రమణారావు** చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.

కంప్యూటర్లు, అల్గోరిథమ్స్ నుంచి ప్రోగ్రామ్స్, సర్క్యూట్స్ అలాగే సాఫ్ట్ వేర్, హార్డ్‌వేర్‌కుతోడు అప్లికేషన్స్(అన్వయం) సహా యావత్తు అధ్యయనం కంప్యూటర్ సైన్స్‌లో ఉంటుంది. ప్రాథమికంగా కంప్యూటర్లు, సంబంధిత అప్లికేషన్స్ అధ్యయనమే కంప్యూటర్ సైన్స్. సాఫ్ట్‌వేర్, అప్లికేషన్స్ తోనే మొత్తం ప్రపంచాన్ని తెలుసుకునే స్వేచ్ఛను విద్యార్థికి అది కలుగజేస్తోంది. కంప్యూటర్ అల్గోరిథమ్స్, లాంగ్వేజ్‌లు సదరు మెషీన్లకు ప్రోగ్రామ్‌ను సమకూరుస్తాయి. డేటా స్ట్రక్చర్స్, నెట్‌వర్కింగ్ అదేవిధంగా కంప్యూటర్లలో నెట్‌వర్క్స్ అధ్యయనం కూడా ఉంటుంది. కేవలం సాఫ్ట్‌వేర్ లాంగ్వేజెస్ స్టడీకే పరిమితం కాదు. సదరు రంగాలు అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్ తదితరాలూ ఉన్నాయి.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్: కంప్యూటర్స్‌కు సంబంధించి బేసిక్స్ నుంచి ఈ కోర్సులో నేర్చుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది. సైన్స్ ఆఫ్ కంప్యూటర్స్ అంటే అందులోని ఆర్కిటెక్చర్ సహా కంప్యూటర్ సైన్స్. మెయిన్ ప్రోగ్రామ్ లాంగ్వేజెస్, కంప్యూటర్ సర్క్యూట్స్ పరిచయం, యావత్తు ప్రక్రియను రన్ చేసే అల్గోరిథమ్స్ ఈ కోర్సు అధ్యయనంలో భాగం. మేథమెటిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఈ సబ్జెక్టు మూలాలు ఉన్నాయి. దాంతో అటు సాఫ్ట్‌వేర్, ఇటు హార్డ్‌వేర్ తెలుసుకోవాల్సి ఉంటుంది.

కంప్యూటర్ ఇంజనీరింగ్: సీఎస్ఈ మాదిరిగానే ఉన్నప్పటికీ చిన్నపాటి తేడాతో ఈ కోర్సు ఉంటుంది. కొన్ని టాపిక్స్ విషయంలో ఈ రెంటి మధ్య తేడా కనిపిస్తుంది. హార్డ్‌వేర్ల డిజైనింగ్, అసెంబ్లింగ్‌కు తోడు మైక్రోప్రాసెసర్ల సర్క్యూట్ డిజైనింగ్, సూపర్ కంప్యూటర్స్ ఈ కోర్సులో ఉంటాయి. అంతిమంగా దేశాన్ని సాంకేతికంగా నడిపేందుకు అవసరమైన విద్య ఉంటుంది.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ: కంప్యూటర్స్ డేటా మేనేజ్‌మెంట్‌కు తోడు నెట్‌వర్క్స్, నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్ ఈ కోర్సులో ఉంటాయి. డేటా స్టోరేజీ, మానిప్యులేషన్ అధ్యయనంగా ఉంటుంది. డేటా అంటే ఇక్కడ మెషిన్లలో ఉన్నదని అర్థం.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి): మెషిన్ కోడ్స్, కంప్యూటర్ లేదంటే ఎలక్ట్రానిక్ డివైజ్‌ను డ్రైవ్ చేసే డేటా ఈ కోర్సులో చదవాలి. నెట్‌వర్కింగ్ స్టడీ అంటే ఒకే పని చేస్తున్న డివైజ్‌ల మధ్య నెట్‌వర్క్‌ను ఎస్టాబ్లిష్ చేయాలి. వాణిజ్యపరంగా బిజినెస్ ప్రపంచంలో ఇది కీలకం.

స్టూడెంట్స్ చాయిస్ సీఎస్ఈ

కెరీర్ అవకాశాలు



- ★ కంప్యూటర్ సైన్స్ లేదా ఐటీ లేదా సంబంధిత ఏరియాలో డిగ్రీ ఉన్న వ్యక్తులుగా సిస్టమ్ ప్రోగ్రామర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, వెబ్ డెవలపర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సాఫ్ట్‌వేర్ టెస్టర్, ప్రొడక్ట్ మేనేజర్, ఇంజనీరింగ్ మేనేజర్ వంటి ఉద్యోగాలు పొందవచ్చు. ఉదాహరణకు కంప్యూటర్ సైన్స్‌లో నిపుణుడు సీనియర్ ప్రోగ్రామర్, సిస్టమ్ అనలిస్ట్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, డేటాబేస్ మేనేజర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, ఫైనాన్షియల్ అనలిస్ట్‌గా చేరవచ్చు.
- ★ కంప్యూటర్ ప్రోగ్రామ్‌లో ఎక్స్‌పర్ట్ - కంప్యూటర్ ప్రోగ్రామర్, వెబ్ డెవలపర్/అడ్మినిస్ట్రేటర్, డేటా బేస్ అడ్మినిస్ట్రేటర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, హెల్ప్‌డెస్క్ ఆపరేటర్, పీసీ సపోర్ట్ అడ్మినిస్ట్రేటర్, నెట్‌వర్క్ సపోర్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేయవచ్చు.
- ★ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నిపుణుడు ఐటీ ప్రాజెక్ట్ మేనేజర్, టెక్ సపోర్ట్ మేనేజర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, వెబ్‌డెవలపర్, వెబ్‌సైట్ అడ్మినిస్ట్రేటర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్ట్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, అప్లికేషన్ డెవలపర్, సాఫ్ట్‌వేర్ టెస్టర్‌గా పనిచేయవచ్చు.
- ★ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ నిపుణుడు సిస్టమ్ అనలిస్ట్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజర్, అప్లికేషన్ ప్రోగ్రామర్‌గా చేరవచ్చు.
- ★ కంప్యూటర్ ఫోరెన్సిక్ నిపుణుడు డిజిటల్ ఫోరెన్సిక్ అనలిస్ట్, ఎగ్జామినర్ అనలిస్ట్, కంప్యూటర్ ఫోరెన్సిక్స్ టెక్నాలజిస్ట్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సెక్యూరిటీ ఆఫీసర్, సిస్టమ్ అనలిస్ట్, సిస్టమ్ ఇంజనీర్, డేటాబేస్ అనలిస్ట్, కంప్యూటర్ ఫోరెన్సిక్ అసోసియేట్‌గా పనిచేయవచ్చు.
- ★ గేమ్స్ డిజైన్ ఎక్స్‌పర్ట్ గేమ్ డిజైనర్, గేమ్ ఆర్టిస్ట్, గేమ్ ప్రొడ్యూసర్, గేమ్ టెస్టర్, గేమ్ సౌండ్ ఇంజనీర్‌గా చేరవచ్చు.

కంప్యూటర్ సైన్స్ అనే కాదు, ఏ బ్రాంచ్ తీసుకున్న విద్యార్థికి అయినా తన సబ్జెక్టుపై లోతైన అవగాహన ఉండాలి. అప్పుడే జాబ్ మార్కెట్లో ఇతరులపై ఎడ్జ్ ఉంటుంది. అదే అనుకున్న లక్ష్యానికి చేరువ చేస్తుంది. అదేవిధంగా ఎంపిక చేసుకున్న రంగానికి సంబంధించి తదుపరి కోర్సులపై కూడా దృష్టిసారించాలి. ఎప్పటికప్పుడు టెక్నికల్‌గా అప్డేట్ అవుతూ ఉండాలి. తద్వారా మరింత పరిణతి సాధించాలి. అంటే ఈ రంగంలో నిలదొక్కుకోవాలంటే లైఫ్ లాంగ్ లెర్నింగ్(3ఎల్)కు అలవడాలి. మరోవైపు వాస్తవ పరిస్థితినీ గమనించాలి. పెద్ద ఎత్తున కోర్సులు అలాగే ఛాయిస్‌లు ఉన్న ఈ రోజుల్లో చదివిన కోర్సుకు తగ్గ ఉద్యోగం లభించడం, అందులో నిలదొక్కుకోవడం ఒక రకంగా కత్తిమీద సాము అనే చెప్పాలి. కంప్యూటర్ సైన్స్ విషయానికి వస్తే దాని పరిధి ఏటేటా విస్తృతమవుతోంది.
కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సీఎస్ఈ) లేదా డేటా సైన్స్, ఏఐ, మెషీన్ లెర్నింగ్ వంటి బ్రాంచీలను తీసుకునే ముందు విద్యార్థులు కొన్ని విషయాలను అర్థం చేసుకోవాలి. వాటిలో...

- మేథ్స్‌లో బలమైన పునాది ఉండాలి. కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించి ఇది కీలకమైన సబ్జెక్టు. ఆల్జీబ్రా, కాలిక్యులస్, ప్రాబబిలిటీ, డిస్క్రీట్ మేథమెటిక్స్ చాలా ముఖ్యమైనవి.
- పైథాన్, జావా లేదా సి++ వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు తెలిసి ఉండాలి. వేరియబుల్స్, లూప్స్, ఫంక్షన్స్, డేటాస్ట్రక్చర్స్ వంటి బేసిక్ ప్రోగ్రామింగ్ కాన్సెప్ట్‌లు తెలిసి ఉండాలి.
- కంప్యూటర్ల పనితీరుపై ప్రాథమిక అవగాహన తప్పనిసరి. సీపీయూ, మెమరీ, స్టోరేజ్, ఆపరేటింగ్ సిస్టమ్స్ తెలియాలి.

3ఎల్ తప్పనిసరి

- బేసిక్ అల్గోరిథమ్స్, డేటా స్ట్రక్చర్స్ అంటే ఆరేస్, లింక్డ్ లిస్ట్స్, స్టేక్స్, క్యూస్, ట్రీస్, సార్టింగ్ అల్గోరిథమ్స్ వంటి కంప్యూటర్ సైన్స్ ఫండమెంటల్స్‌పై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.
- కంప్యూటర్ ఆర్కిటెక్చర్ బేసిక్స్ కూడా తెలియాలి. లాజిక్ గేట్స్, ప్రాసెసర్స్, మెమరీ హైరార్కీ, ఇన్‌పుట్/ఔట్‌పుట్ సిస్టమ్స్ వంటివి ఉపయోగకరం.
- సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్స్ కూడా తెలియాలి. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రాసెసస్, డిజైన్ ప్యాటర్న్స్, టెస్టింగ్ మెథడాలజీస్, వెర్షన్ కంట్రోల్ సిస్టమ్స్‌పై అవగాహన పెంచుకోవాలి.
- నెట్‌వర్కింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీపై ప్రాథమిక అవగాహన ఉండాలి. నెట్‌వర్క్స్, ప్రొటోకాల్స్, సైబర్ సెక్యూరిటీ కాన్సెప్ట్స్ వంటివి ఇవాళ్టి సాంకేతిక ప్రపంచంలో చాలా ముఖ్యం.
- ప్రాబ్లెమ్ సాల్వింగ్ స్కిల్స్ ఉండాలి. కంప్యూటర్ సైన్స్‌లో తరచూ ఎదరయ్యే క్లిష్టమైన ప్రాబ్లెమ్స్‌ను సమర్థంగా పరిష్కరించగలగాలి. ప్రాబ్లెమ్ సాల్వింగ్ నైపుణ్యాలను ఎంత బాగా నేర్చుకుంటే అంత మంచి కెరీర్ ముున్ముందు ఉంటుంది.

గణాంకాలు

ఈ ఏడాది జనవరి చివరి నాటికి ఐటీ సెక్టార్‌లో ఓపెనింగ్స్ 50,000 ఉన్నాయి. మునుపటి సంవత్సరంతో పోల్చుకుంటే తగ్గుదల 21 శాతం. అంతకుముందు సంవత్సరం అంటే రెండేళ్ళ క్రితంతో బేరీజు వేసుకుంటే 60 శాతం తగ్గింది. లింక్డిన్, ఇతర జాబ్ బోర్డులను పరిగణనలోకి తీసుకుంటే ఈ లెక్క తేలుతోంది. డేటా శాంపిల్స్‌లో 80 శాతం ఒకే విషయాన్ని రూఢిపరుస్తున్నాయి. ఎంట్రీ లెవెల్‌లో స్లంప్ ఇంకా బాగా చెప్పాలంటే పిరమిడ్‌లోని అట్టడుగున రిక్రూట్‌మెంట్స్ దాదాపుగా స్తంభించాయని చెప్పవచ్చు. ఎనిమిది నుంచి తొమ్మిది శాతం మేర అట్రిషన్స్(ఒక కంపెనీని వదిలి ఇంకో చోటకు వెళ్ళడం) ఉంటోంది. అయినప్పటికీ కొత్తగా హైరింగ్ ఉండటం లేదు. ఇంకో మాటలో చెప్పుకొంటే హైరింగ్ విషయంలో రిక్రూటర్లు అప్రమత్తంగా ఉంటున్నారు. ఈ పరిణామాన్ని 'లో నుంచి నో హైరింగ్ యాక్షన్‌'గా 'ఎక్స్‌ఫెనో' కోఫౌండర్ అభివర్ణించారు. ఈ తగ్గుదల రెండేళ్ళుగా కొనసాగుతోంది. అన్ని పరిశ్రమలను లెక్కలోకి తీసుకుంటే అందులో ఉండే వైట్-కాలర్ జాబ్స్ స్పేస్ 2,10,000. కాగా జనవరి 2022ని ప్రామాణికంగా తీసుకుంటే తగ్గుదల 35 శాతంగా నమోదైంది. ఐటి సర్వీసెస్ సెక్టార్‌లో ప్రస్తుతం సిస్టమేటిక్ కరెక్షన్ చోటుచేసుకుంటోందని 'లాంగ్‌హౌస్ కన్సల్టింగ్' సీఈఓ తెలిపారు. ఎంట్రీ లెవెల్ గ్రాడ్యుయేట్లతో ఇప్పుడు క్యాంపస్‌లు నిండి ఉన్నాయి. నిజానికి వీరు ఇప్పుడు ఒకటి, రెండేళ్ళ అనుభవం ఉండి ఉద్యోగం పోగొట్టుకున్న వాళ్ళతో పోటీపడాల్సి వస్తోందంటూ పరిస్థితిని వివరించారు. అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థ మందగించిందని, ఆ ప్రభావం ఇండియన్ టెక్నాలజీపై కూడా పడిందని డెలాయిట్ ఇండియా డైరెక్టర్ తెలిపారు. స్థూల ఆర్థిక వ్యవస్థలోని అనిశ్చిత వాతావరణం ఫలితంగా క్లయింట్స్ చాలా అప్రమత్తంగా ఉంటున్నారని, ఇది రిక్రూట్‌మెంట్స్‌పై ప్రభావం చూపుతోందన్నారు. రాబోయే రెండు క్వార్టర్లలోనూ ఇదే పరిస్థితి ఉంటుదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాంకేతికంగా మెరుగుదల ముఖ్యంగా ఏఐ కూడా నియామకాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని చెప్పారు. దరిమిలా మారుతున్న వాతావరణానికి తగ్గట్టు ఎదిగితేనే ఐటీలో కుదురుకోవచ్చని, ఇది ఎప్పటికైనా రెండు వైపులా పదును ఉన్న కత్తే అని కూడా హితవు చెబుతున్నారు.

సమగ్ర కథనం 'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Iz9IMQyలో చదవండి.



తుళ్లూరులో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

ఐదు కోట్ల మంది ఆత్మగౌరవం అమరావతి

● 1630వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, జూన్3: ఐదు కోట్ల మంది తెలుగు ప్రజల ఆత్మగౌవరం అమరావతి రాజధాని అని భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసిన సీఎం జగన్‌రెడ్డి అండ్ కో కనుమరుగు అవుతుందని అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ మూడు రాజధానులకు వ్యతిరేకంగా అమరావతి రైతులు, రైతు కూలీలు, మహిళలు, ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1630వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. మంగళవారం జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో రాజధాని లేకుండా చేసిన వైసీపీ అడ్రస్ గల్లంతేనని స్పష్టం చేశారు. అన్ని వ్యవస్థలు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నిర్వీర్యంగా మారాయన్నారు. కూలీలకు ఉపాధి లేదు, అమరావతి, పోలవరంతో సహా ఏ ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇటువంటి నియంత పాలన ప్రజలు ఒప్పుకోరన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఓటమిని జగన్‌రెడ్డి చూడబోతున్నారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో రైతుల ఆందోళనలు నిరసన దీక్షలు కొనసాగాయి.

అక్రమ మద్యం కేసులో వైసీపీ అభ్యర్థి తండ్రి

● నిందితుడు మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల భర్త శివనాగేంద్రం
● ఏ-2గా కేసు నమోదు చేసిన సెబ్ అధికారులు
● విచారణలో మరిన్ని పేర్లు వెల్లడయ్యే అవకాశం



సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం బాక్సులు

మంగళగిరి సిటీ, జూన్ 3: మంగళగిరిలో ఇటీవల సంచలనం రేకెత్తించిన అక్రమ మద్యం కేసులో అధికార వైసీపీ నేతల పాత్రపై స్పష్టత వచ్చింది. మంగళగిరి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య తండ్రి కాండ్రు శివనాగేంద్రంపై కూడా కేసు నమోదుచేసినట్టు సెబ్ అధికారులు వెల్లడించారు. మంగళగిరి కాండ్రువారి వీధిలో దామర్ల వీరాంజనేయులు నివాసంలో అక్రమ మద్యం నిల్వలు వున్నట్టు సమాచారం రావడంతో ఈ నెల ఒకటో తేదీన సాయంత్రం మంగళగిరి సెబ్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడుల్లో భారీగా మద్యం నిల్వలను గుర్తించారు. మద్యంసీసాలపై ఎలాంటి స్టిక్కర్లు లేవు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తెచ్చిన మద్యం నిల్వల్లో ఇదొక డంప్ మాత్రమేనని ఆరోపణలున్నాయి. హైదరాబాద్ బ్లూ బ్రాండ్ 120 బాక్సులు, ఓల్డ్ ట్రావెన్ 16 బాక్సులు కలుపుకుని మొత్తం సుమారు రూ.9.79లక్షల విలువైన 6,528 మద్యం సీసాలను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకుని వీరాంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని ప్రాథమికంగా విచారించగా మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల భర్త, మంగళగిరి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య తండ్రి శివనాగేంద్రం తమ ఇంట్లో మద్యంనిల్వలను వుంచినట్టు అధికారులకు తెలిపాడు. దీంతో ఏ-2 నిందితుడిగా శివనాగేంద్రంపై కేసు నమోదుచేసినట్టు మంగళగిరి సెబ్ అధికా రులు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో బిజీగా వున్నామని, తదుపరి విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అక్రమ మద్యం కేసుకు సంబంధించి సమగ్ర విచారణ జరిపితే మరిన్ని పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం వుంది. మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్న రోజే పలువురు వైసీపీ నాయకులు, లావణ్య తాలూకా బంధువులు సెబ్ కార్యాలయం వద్దకు చేరుకుని మంత్రాంగం నడిపే ప్రయత్నం చేసినట్టు సమాచారం.



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి జీవీ

రాష్ట్రానికి వీడనున్న జగన్ దుష్టగ్రహణం

● అభ్యర్థి జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 3: ఆంధ్ర రాష్ట్రానికి జగన్ అనే దుష్టగ్రహణం నేటితో వీడనుందని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సూర్యోదయంతో పాటు చంద్రోదయం కూడా వస్తుందని, ప్రజలు కోరుకున్న విధంగా చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. దింపుడు కళ్లెం ఆశతోనే వైసీపీ నాయకులు అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసీపీ హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినా వారికి కోర్టుల నుంయి మొటిక్కాయలు తప్పలేదన్నారు. పేర్ని నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి సంఘ విద్రోహులను జైల్లో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా పల్నాడులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలు పగులగొట్టడం, కూటమి ఏజంట్లపై దాడులు చేసి హత్యాయత్నాలకు పాల్పడడం, అరాచకాలు సృష్టించడం దుర్మార్గమని, అవి పల్నాడుకు మాయని మచ్చగా మిగిలాయన్నారు. కూటమి 150 పైగా అసెంబ్లీ స్థానాలు, 20పైగా లోక్‌సభ స్థానాలు గెలవబోతోందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. వినుకొండ ప్రజలు ఎదురుచూస్తున్నట్లుగా అహంకారి బొల్లా బ్రహ్మనాయున్ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరికపూడిశెల, పల్నాడు వాటర్‌గ్రిడ్, ఎన్ఎస్‌పీ కాలనీ అభివృద్ధి, ఘాట్‌రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకొంటానన్నారు. మాజీఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఐదేళ్లపాటు రాష్ట్రంలో జరిగిన దుర్మార్గం, అరాచకం, అన్యాయంతో ప్రజల్లో వచ్చిన మార్పుతోనే నూతన ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమన్నారు. వినుకొండ ప్రజలు జీవీ ఆంజనేయులు మంచితనాన్ని, సేవలను గుర్తించి మంచి మెజారిటీ ఇవ్వబోతున్నారని, రానున్న నూతన ప్రభుత్వంలో ప్రతిపక్షాలపై దాడులు, దౌర్జన్యాలు ఉండవని, తప్పుచేసినవారికి చట్టపరమైన శిక్షలు తప్పవన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు ఇకనైనా ప్రతిపక్ష పాత్రను గౌరవప్రదంగా పోషించాలని కోరారు. షమీమ్‌ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6న ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

గుంటూరు(విద్య), జూన్ 3: ఈనెల 6న ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కె.బసవలింగారావు, మహ్మద్‌ఖాలీద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కోర్టు రోడ్డులోని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కార్యాలయంలో ఉదయం 9.30కి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాదరావు, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్ జిలాని, సంపాదకులు వై.నేతాజీ తదితరుల హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలో ని అన్ని మండల, నగర, పట్టణ శాఖల అధ్యక్షప్రధాన కార్యదర్శి లు,జిల్లా సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మరియు సభ్యులు, ముఖ్య సీనియర్ నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

బాణాసంచా పట్టివేత

పెదనందిపాడు, జూన్ 3: అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తున్నారనే సమాచారంతో సోమవారం పెదనందిపాడులో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుంటూరు-పర్చూరు రహదారిలో లావు వారి చెరువు కట్ట సమీపంలో ఓ బడ్డీ కొట్టులో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రు.1,33,933 విలువ గల బాణసంచా సామాగ్రిని స్వాధీనం చేసుకొని, వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మందపాడులో....

మేడికొండూరు, జూన్ 3: మండలంలోని మందపాడుకు చెందిన సయ్యద్ అమీర్ భాషా అనే వ్యక్తి భారీ మొత్తంలో బాణాసంచా తీసుకువచ్చి తన ఇంటిలో దాచి ఉంచగా విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు మేడికొండూరు ఎస్ఐ చల్లా వాసు తన సిబ్బందితో వెళ్లి బాణా సంచా నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అమీర్ బాషాను అరెస్టు చేశారు. సుమారు రూ.70 వేల విలువైన 36 బాక్సుల క్రాకర్స్ తాను తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి లోని ఒక దుకాణంలో కొనుగోలు చేసి తెచ్చానని అమీర్ వెల్లడించారు. మంగళవారం కోర్టులో హాజరు పరచనున్నట్టు వారు వివరించారు.



స్వాధీనం చేసుకున్న బాణసంచాతో ఎస్ఐ టి రాజ్‌కుమార్, సిబ్బంది

కౌంటింగ్ కేంద్రాలపై ప్రతిక్షణం ఈసీ నిఘా ఉండాలి

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



కౌంటింగ్ ఏజెంట్లకు దిశ, నిర్దేశం చేస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ప్రతిక్షణం ఎన్నికల సంఘం పటిష్ఠ నిఘా ఉంచాలని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. ఎన్ని పకడ్బందీ చర్యలు తీసుకున్నప్పటికీ ఇప్పటికీ కొందరు అధికారులు అధికార వైసీపీ బెదిరింపులు, ఒత్తిడులకు తలొగ్గే ప్రమాదం ఉందని, అలాంటి చోట్ల ఏమైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే నిజాలు సమాధి కాకుండా ఈసీ ముందు జాగ్రత్త, ప్రత్యామ్నాయ నిఘా ఏర్పాట్లు చూసుకోవాలని ఆయన కోరారు. సోమవారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్‌లో కౌంటింగ్ ఏజెంట్లకు దిశ, నిర్దేశ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ కౌంటింగ్‌కు వెళ్తున్న సభ్యులు ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనలు, నియమావళిని తప్పక పాటించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెంట్లకు ఈసీ నిబంధనల పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. వైసీపీ నుంచి ఎవరైనా రెచ్చగొట్టినా సమన్వయం పాటించాలని, అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చెప్పినట్లు కౌంటింగ్ పూర్తిగా ముగిసి అభ్యర్థులు గెలుపు డిక్లరేషన్ అందుకొనే వరకు ప్రతి ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాటి కోరారు.

స్వస్థిశాలలో టీడీపీ నాయకుల

ప్రత్యేక ప్రార్థనలు



పెదకాకాని స్వస్థిశాలలో ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఆనందబాబు

పెదకాకాని, జూన్ 3: పెదకాకాని స్వస్థిశాలలో టీడీపీ నాయకులు ప్రత్యేక ప్రార్థన జరిపించారు. సోమవారం మాజీమంత్రి నక్కా ఆనందబాబు, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, రాష్ట్ర టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చదరంగం పోటీలు

తాడికొండ, జూన్3: చెస్‌తో మేథో సంపత్తిని పెంచుకోవచ్చునని రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్ పేర్కొన్నారు. రెండు రోజులుగా లాం చలపతి ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల చెస్ పోటీలు సోమవారం ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సుమన్ ఈ సందర్భంగా మాట్లాడారు. దేశానికి చెందిన 17 ఏళ్ల యువకుడు ప్రపంచ చెస్ ఛాంపిన్ షిప్ పోటీలకు ఎంపికై దేశానికే కాదు ప్రపంచానికే యూత్ ఐకాన్‌గా నిలిచి దేశ కీర్తి ప్రతిష్ఠలు చాటారన్నారు. చెస్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. రెండురోజులుగా జరిగిన పోటీలలో చిత్తూరు జిల్లా మదనపల్లెకి చెందిన పీ. వెంకట రమణ విజేతగా నిలిచినట్లు తెలిపారు. అంతేకాకుండా మన రాష్ట్రం ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. పోటీలలో ద్వితీయ స్థానంలో కుషల్, తృతీయ స్థానంలో అఫ్రిద్‌ఖాన్, నాల్గవ స్థానంలో రవికుమార్, ఐదవ స్థానంలో శ్రావణిలు గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు వీ. సత్యనారాయణరావు, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అనిప్, చలపతి ఫార్మసీ కళాశాల ఫిజికల్ డైరక్టర్ భాను ప్రకాష్, గుంటూరు జిల్లా చెస్ అసోషియేషన్ ప్రతినిధులు ఎం.గోపినాద్, ఎం.సుమంత తదితరులు పాల్గొన్నారు.



చెస్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న సుమన్ తదితరులు

ఏఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి మోసంపై ఫిర్యాదు

మంగళగిరి, జూన్ 3: ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు రూ.18 లక్షలు తీసుకుని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని హైదరాబాద్‌కు చెందిన విశ్రాంత రెవెన్యూ సూపరింటెండెంట్ కస్నెగంటి దినకర రవీంద్రనాథ్ ఆరోపించారు. మంగళగిరిలోని అమరావతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామానికి చెందిన జంజనం కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో వెంచర్ వేశారని చెప్పారు. ఆ వెంచరులో 183 చదరపు గజాల స్థలాన్ని (ప్లాట్ నెం.90) రూ.18 లక్షలకు కొనుగోలు చేసే నిమిత్తం 2021, డిసెంబరు 15న కోటేశ్వరరావుకు రూ.7 లక్షలు చెల్లించి ఎగ్రిమెంట్ చేయించుకున్నానని తెలిపారు. అదే నెలలో రిజిస్ట్రేషన్ నిమిత్తం మిగతా రూ.11 లక్షలు చెల్లించానని, అప్పటి నుంచి నేటి వరకు రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశాడని ఆరోపించారు. ఇదే విషయమై సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద గల కార్యాలయంలో కోటేశ్వరరావును నిలదీయగా బాడీగార్డులతో బయటకు నెట్టివేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు రవీంద్రనాథ్ తెలిపారు.



విలేకర్లతో మాట్లాడుతున్న దినకర రవీంద్రనాథ్




మతుకుమల్లిలో పగులగొట్టిన సిమెంట్ రోడ్డు

సిమెంట్ రోడ్డు పగులగొడితే ఊరుకోం

మతుకుమల్లి(శావల్యాపురం), జూన్ 3: ఇంటింటికీ పైప్‌లైన్ వేస్తామంటూ బాగున్న సిమెంట్ రోడ్డును పగులగొడితే ఊరుకోమని గ్రామస్తులు కాంట్రాక్టర్‌ను అడ్డుకొన్న ఘటన శావల్యాపురం మండలం మతుకుమల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా మతుకుమల్లి శ్మశానానికి వెళ్ళే బజారులో ఇంటింటికీ పైప్‌లైన్ వేసేందుకు గ్రామసర్పంచ్ యలగాల బసవయ్య కుమార్డు పొక్లెయిన్‌ను తీసుకొచ్చి సిమెంట్ రోడ్డుపై గాడులు తీయించేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకొన్నారు. తమకు పైప్‌లైన్ అవసరం లేదని, గ్రామంలోని తాగునీటి పథకం నుంచి తాగేందుకు నీళ్ళు రాకపోయినా ఇంతవరకు పట్టించుకొన్న నాథుడు లేడని, అటువంటిది బాగున్న సిమెంట్ రోడ్డుపై గాడులు తీసి దీన్ని కూడా నాశనం చేయవద్దని కాంట్రాక్టర్‌కు తెగేసి చెప్పారు. జల్‌జీవన్‌మిషన్ ద్వారా గతంలో కారుమంచి, గుంటుపాలెం, వయ్యకల్లు, కొత్తలూరు, గంటవారిపాలెం గ్రామాల్లో కూడా ఇలానే రోడ్లను పగులగొట్టి పైప్‌లైన్‌లు వేశారని, నాసిరకం పనులు చేయడంతో అక్కడ నెలల వ్యవధిలోనే పైప్‌లైన్‌లు చెడిపోయాయని, పైప్‌లైన్‌ల కోసం తీసిన గోతులు కూడా ఇంతవరకు పూడ్చలేదని అటువంటిది ఇక్కడ కూడా అలానే చేసేందుకు వచ్చారా అంటూ కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో కాంట్రాక్టర్ పను లు నిలిపేసి పొక్లెయిన్ తీసుకొని వెనుదిరిగాడు. ఉన్నతాధికారులు స్పందించి ఎన్ని కల కౌంటింగ్ సమయం లో గ్రామంలో ఎవ్వరూ అల్లర్లు సృష్టించకుండా త గిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

8 నుంచి ఆహ్వాన నాటిక పోటీలు



నాటిక పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

పొన్నూరుటౌన్, జూన్3: ఈ నెల 8వ తేది నుంచి 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలను పొన్నూరులో నిర్వహిస్తున్నట్లు పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయలు నాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రాంగణం వద్ద నాటక పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. జూన్ 8, 9, 10 తేదీల్లో నటరాజు, కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి సందర్భంగా 23వ ఆహ్వాన నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళావేదికలో జరిగే ఈ నాటక పోటీలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి



ఆకురాతి బేబీ సరోజిని (ఫైల్)

తాడేపల్లి, జూన్ 3: తాడేపల్లి మండలం కొలనుకొండ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి రోడ్డు దాటుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మహిళలు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... మంగళగిరి యల్.బి.నగర్‌కు చెందిన దమ్మాలపాటి కోటేశ్వరమ్మ, ఆకురాతి బేబి సరోజిని, డోగిపర్తి లక్ష్మీకాంతం, చిల్లపల్లి సరోజిని, విజయ అనే సుమారు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధ మహిళలు ఆదివారం సాయంత్రం కొలనుకొండలోని ఇస్కాన్ టెంపుల్‌కు బయలుదేరి వెళ్లారు. ఆత్మకూరు నిర్మల కాన్వెంట్ వద్ద ఆటోలో బయలుదేరి కొలనుకొండ వద్ద బైపాస్‌లో దిగి రోడ్డు దాటుతుండగా కోటేశ్వరమ్మ, బేబి సరోజినిలను విజయవాడ నుంచి ఒంగోలు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కోటేశ్వరమ్మ మృతి చెందింది. బేబి సరోజిని తీవ్రంగా గాయపడింది. వారిని 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా కోటేశ్వరమ్మ అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సరోజినిని ఆమె బంధువులు ప్రభుత్వ వైద్యశాల నుంచి తాడేపల్లి మణిపాల్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. బేబి సరోజిని కుమారుడు కాగా సరోజిని మృతదేహాన్ని సోమవారం సందర్శించి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పలువురు వైసీపీ నేతలు స్థానికులు ప్రముఖులు నివాళులర్పించారు. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని వ్యక్తి మృతి


మాచర్లటౌన్, జూన్ 3: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మాచర్ల పట్టణ శివారులో సోమవారం రాత్రి జరిగింది. ఒంగోలు పట్టణానికి చెందిన నీలమ శివ(35) హైదరాబాద్‌లో బేల్దార్ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. సోమవారం ఏపీ 09జడ్ 7174 నంబరు గల పల్సర్ ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి తన స్వస్థలమైన ఒంగోలుకు బయలుదేరాడు. మార్గ మధ్యంలోని మాచర్ల పట్టణ శివారులో గల ఎంఎస్ఆర్ టౌన్‌షిప్ వద్దకు రాగానే ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో తలకు తీవ్రగాయమై శివ అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విజయపురి సౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



శివ మృతదేహం

వాహనం ఢీకొని జీవాల కాపరి మృతి

క్రోసూరు, జూన్ 3: గుర్తు తెలియని వాహనం ఢీకొని జీవాల కాపరి మృతిచెందిన ఘటన మం డలంలోని బాలెమర్రు గ్రామం వద్ద సోమవారం ఉదయం జరిగింది. తెలంగాణా రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తిరుమలయ్య(42) సహా కొంతమంది వ్యక్తులు బాలెమర్రు ప్రాంతంలో గొర్రెలు కాచుకుంటూ కొంతకాలంగా నివశిస్తున్నా రు. ఈ క్రమంలో సోమవారం ఉదయం రోడ్డుపై వెళ్తున్న తిరుమలయ్యను గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించినట్టు స్థానికు లు తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు క్రోసూరు ఎస్ఐ మహమ్మద్ షఫీ తెలియజేశారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



తిరుమలయ్య మృత దేహం

ప్రభుత్వాస్పత్రిలో తొలిసారిగా లివర్ ఆపరేషన్

గుంటూరు(మెడికల్), జూన్ 3: ఎడమ కాలేయంలో ఏర్పడిన రాళ్ల వల్ల తరచూ కామెర్ల బారిన పడుతున్న 57 ఏళ్ల రోగికి లివర్ రిసెక్షన్ (కాలేయం తొలగింపు) ఆపరేషన్ ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో విజయవంతంగా నిర్వహించారు. వివరాల్లోకి వెడితే.. కృష్ణా జిల్లా పామర్రుకు చెందిన 57 ఏళ్ల రోగి కడుపునొప్పి, జ్వరంతో ఏప్రిల్ 26న గుంటూరు జీజీహెచ్ జనరల్ సర్జరీ ఓపీకి వచ్చారు. వివిధ పరీక్షల అనంతరం అతడిని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ విభాగానికి రిఫర్ చేశారు. బాధితుడి ఎడమ లివర్‌లో రాళ్లు ఉన్నట్లు, ఇవి జారిపడటం వల్ల అతడు తరచూ అనారోగ్యం బారినపడుతున్నట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అందే కోటి వెంకటేశ్వరరావు గుర్తించారు. అనంతరం క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి లివర్ ఎడమ భాగం తొలగించారు. మరొక కేసులో లివర్ నుంచి పేగుకు రక్తాన్ని తీసుకువెళ్లే పోర్టల్ వీన్ నాళం మూసుకుపోయి రక్తపు వాంతులు, విరేచాలు, రక్తహీనతతో బాధపడుతున్న గుంటూరుకు చెందిన 16 ఏళ్ల బాలుడికి స్ప్లీనెక్టమీ డీవ్యాస్క్యులర్ సర్జరీ చేసి ఆరోగ్యం కుదుటపర్చినట్లు ఆయన తెలిపారు.



వైద్యబృందంతో ఆపరేషన్ చేయించుకున్న రోగులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆గురజాల ◆సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

గీత దాటితే ఉపేక్షించం

● గురజాల డీఎస్పీ సి హెచ్ శ్రీనివాసరావు

రెంటచింతల,జూన్ 3 : నేటి సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా ఎవరైనా గీత దాటితే ఉపేక్షించబోమని గురజాల డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం రెంటచింతలలోని వివిధ ఆలయాల సెంటర్లలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించొద్దన్నారు.నిబంధనలు ఉల్లంఘించి ఊరేగింపులు నిర్వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు రౌడీషీటర్లు, పాత నేరస్తులను పోలీసు స్టేషన్‌కి పిలిపించి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. 6వ తేదీ వరకు ప్రవర్తనా నియామవళి అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచిన వారు కవ్వింపు చర్యలకు పాల్పడడం రెచ్చగొట్టేలా మాట్లాడడం చేయకూడదన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



సిద్ధంగా ఉన్న డ్రోన్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

డ్రోన్ నిఘా నీడలో మాచర్ల

మాచర్ల రూరల్, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజైన మంగళవారం మాచర్ల నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రోన్ కెమెరాతో మాచర్ల పట్టణాన్ని జల్లెడ పట్టనున్నారు. పట్టణ పరిధిలో ఏ మూలన ఏం జరిగినా పసిగట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 80 మీటర్ల ఎత్తులో ఈ డ్రోన్‌లో తిరుగుతూ ఫోటోలు, వీడియోలు తీస్తూ ఎప్పటికప్పుడు సమాచారం అందించనుంది. సోమవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పట్టణ సీఐ బొప్పన బ్రహ్మయ్య ఆధ్వర్యాన డ్రోన్ ట్రయిల్ రన్ నిర్వహించారు. అలాగే పట్టణంలో వజ్ర వాహనం సిద్ధంగా ఉంచారు. ఊహించని పరిణామాలు జరిగి అదుపు చేయాల్సి వస్తే వజ్ర వాహనం ద్వారా స్మోక్ గన్స్ రబ్బర్ బుల్లెట్లు, వీడియోగ్రఫీ ద్వారా చర్యలు చేపట్టనున్నారు. అలాగే ఆక్టోపస్, సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసు బలగాలు సుమారు 1000 మంది దాకా అందుబాటులో ఉన్నాయి. ఒక ఏఎస్పీస్థాయి అధికారితోపాటు నలుగురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు నిరంతరం నిఘా పర్యవేక్షించనున్నారు.

కారంపూడి: కారంపూడి పట్టణమంతా సీసీ కెమెరా నిఘాలో ఉందని ఎస్ఐ అమీర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజైన మంగళవారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌తోపాటు 30 యాక్ట్ అమలు చేస్తున్నామన్నారు. నలుగురు అంతకంటే ఎక్కువగా గుమికూడవద్దన్నారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం రాత్రి వరకు కారంపూడి పట్టణంలో రెస్టారెంట్లు, హోటళ్లు, లాడ్జీలు మూసివేయాలన్నారు. పట్టణంలో బహిరంగ భోజనాలు, సంబరాలు చేయకూడదన్నారు. లాడ్జిల్లో, కల్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదన్నారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, బాణాసంచా కాల్చడం చేయవద్దన్నారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పెదకూరపాడు, జూన్ 3 : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని క్రోసూరు సీఐ మంగారావు తెలిపారు. పెదకూరపాడులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని వివరించారు. ఫలితాల అనంతరం ర్యాలీలు, డీజేలు నిషేధమని, బాణ సంచా కాల్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల గొడవలు నేపథ్యంలో మండలంలోని పలువురు పై రౌడీ షీట్లను ఓపెన్ చేశామని వివరించారు. శాంతియుత వాతావరణం కోసం ప్రజలంతా సహకరించాలని కోరారు.

పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రేహౌండ్స్ డీఐజీ గోపినాథ్ జెట్టి సోమవారం పెదకూరపాడు పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. గొడవలను ప్రోత్సహించినా, హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకోవాలన్నారు. 5వ తేదీ వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



కౌంటింగ్‌కు వెళ్తున్న కూటమి నేతలు

కౌంటింగ్‌కు తరలివెళ్లిన కూటమి నేతలు

దుర్గి, జూన్ 3: నరసరావుపేటలో మంగళవారం జరగనున్న కౌంటింగ్‌కు దుర్గి మండలం కూటమి నేతలు వెళ్లారు. వీరు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అన్ని సర్వేలు కూటమికి అనుకూలంగా ఉన్నాయని, విజయోత్సవానికి కూటమి నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు, టీడీపీ మండల అధ్యక్షుడు జానకి రామయ్య, జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, టౌన్ అధ్యక్షుడు రుద్రాల రవి, బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు, సూరె కృష్ణ, మేకల సురేంద్ర, అంకిపల్లి ఎలీషాబాబు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కట్.. ఫోన్లు స్విచ్ఛాఫ్ !

● చిన్నపాటి వర్షానికే విద్యుత్ సరఫరా నిలిపివేత

● బయటకు రావాలంటే 144 సెక్షన్.. ఇంట్లో ఉంటే ఉక్కపోత

● అల్లాడిపోతున్న ప్రజలు

దుర్గి, జూన్ 3: మండల పరిధిలో విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యమో, ప్రకృతి వైపరీత్యమో తెలీదు గానీ చిన్నపాటి గాలులకు, తేలికపాటి వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం షరామామూలై పోయింది. విద్యుత్ శాఖాధికారులకు ఎన్నిమార్లు ఫోన్ చేసినప్పటికీ కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారులు వరకు అందరూ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకొని కూర్చుంటున్నారు. విద్యుత్ మరమ్మతులో భాగంగా ప్రతి శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అధికారులు చిన్నపాటి లోపాలను సరిచేయడంలో అధికారులు వైఫల్యం చెందారని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ విధించడంతో ప్రజలు గృహాలకే పరిమితమయ్యారు. విద్యుత్‌శాఖ అధికారులు రూపంలో ప్రజలకు గట్టి షాక్ తగిలింది.



మండల కేంద్రమైన రెంటచింతలలోని టీడీపీ కార్యాలయంలోకి మూడు రోజుల పాటు రాకపోకలను నిలిపి వేస్తూ పోలీసులు కార్యాలయం ఎదుట ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఎవరూ కార్యాలయం వద్దకు రావద్దని పోలీసులు కోరారు. - రెంటచింతల

నిఘా.. నిషేధాజ్ఞలు

● పట్టణాలు, గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

● ఓట్ల లెక్కింపు నేపథ్యంలో పక్కాగా నిబంధనల అమలు

● బైండోవర్‌లో ఉన్న వారు ఆంక్షలు అతిక్రమిస్తే రూ.2 లక్షలు వసూలు చేస్తామంటున్న పోలీసులు



క్రోసూరులో నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న రహదారులు

క్రోసూరు, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో పల్నాడు జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో పోలీసుల నిఘా నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే మండల కేంద్రం క్రోసూరులో సోమవారం కర్ఫ్యూ వాతావరణం నెలకుంది. రోడ్లపై పోలీసులు పహారా కాస్తూ జన సంచారం లేకుండా చేశారు. వ్యాపార సంస్థలన్నింటినీ మూసి వేయించారు. పోలీసుల కవాతుతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గృహాలకే పరిమితమయ్యారు. మండలం లోని దొడ్లేరు, ఊటుకూరు, పీసపాడు, బయ్యవరం, అనంతవరం గ్రామాల్లో కూడా రోడ్లన్నీ నిర్మానుష్యమయ్యాయి. కర్ఫ్యూ వాతావరణం నెలకొని ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆంక్షలు కఠినంగా అమలు చేస్తుండటంతో రోజు వారి కూలీ నాలీ చేసుకొనే వారు, ఏ పూటకు ఆ పూట సంపాదించుకొని జీవనం సాగించే చిరు వ్యాపారస్తులు తీవ్ర కష్టనష్టాలకు గురవుతున్నారు.

ఎన్నికల సందర్భంగా క్రోసూరు, పెదకూరపాడు, బెల్లంకొండ మండలాల్లో కొద్దిపాటి అల్లర్లు జరిగాయని, బాధ్యులపై కేసులు నమోదుచేసి అరెస్టులు చేశామని, కొంత మందిని బైండోవర్ చేయటమే కాక మరి కొంత మంది పై రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేశామని సీఐ మంగారావు తెలిపారు. బైండోవర్ చేసిన వారిని తహసీల్దార్ సమక్షంలో హాజరు పరిచామని, వారు కౌంటింగ్ సందర్భంగా గాని, ఆ తర్వాతగాని అల్లర్లకు పాల్పడితే ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షలు వసూలుచేయటమే కాక జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ గృహాలకే పరిమితం కావాలని, ఎటువంటి విజయోత్సవాలు, ఊరేగింపులు , బాణ సంచా కాల్పులు గాని చేయరాదని, రోడ్ల మీద సంచరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్ఐలు వెంకటరావు, మహమ్మద్ షఫీ ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి.. డ్రోన్ కెమెరాతో నిఘా

పిడుగురాళ్ల: నేడు సాధారణ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న దృష్ట్యా పల్నాడుప్రాంతంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీసుశాఖ పటిష్ట చర్యలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు ఇరుపార్టీల నేతలను బైండోవర్ కేసులు నమోదు చేయడం, గొడవలకు కారణమయ్యే వారిని పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంతో పాటు సమస్యాత్మక గ్రామాల్లో డ్రోన్ కెమెరా ద్వారా భద్రతా చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు సోమవారం పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలో డ్రోన్ కెమెరా పనితీరును పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాలలో డ్రోన్ కెమెరాతో ప్రతి గంటకు ఆయా గ్రామాల్లో పరిస్థితిని పరిశీలించేందుకు పోలీసుస్టేషన్‌లో ప్రత్యేక ఏర్పాట్లను పోలీసుశాఖ చేపట్టింది.

కొనసాగుతున్న 144 సెక్షన్.. పల్నాడు ప్రాంతంలో 144 సెక్షన్ కొనసాగుతుంది. సోమవారమూ గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల ప్రాంతాలలో పోలీసుశాఖ తగు భద్రతా చర్యలను కొనసాగించింది. గత రెండు రోజులుగా షాపులు మూసివేతతో పాటు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుంది.

అల్లర్లకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగం..

బెల్లంకొండ: ఎన్నికల కౌంటింగ్ సెంటర్ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, నిబంధనలు ఉల్లంఘించి అల్లర్లుకు పాల్పడితే అట్టివారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్ఐ రాజేష్ తెలిపారు. సోమవారం బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం గ్రామాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తుగా సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు బలగాలను మోహరించామన్నారు. నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ, పాపాయ పాలెం, మన్నె సుల్తాన్‌పాలెం, చంద్రాజుపాలెం గ్రామాల్లో ప్రత్యేక బలగాలను సిద్ధం చేశామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రౌడీ షీటర్ల పై నిఘా ఉంచామని ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో రెండు మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేశామని, సోమ, మంగళవారం రాత్రుల్లో గ్రామాల్లో మొబైల్ టీం పోలీసులు పర్యటిస్తారని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ వేడుకలను ఎన్నికల కమిషన్ నిషేధించిందని ఎస్ఐ తెలిపారు.

ప్రతి గ్రామంలో పోలీస్ పికెట్‌లు

మాచవరం: సాధారణ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న దృష్ట్యా మాచవరం మండలంలోని అన్ని గ్రామాలలో పోలీసు పికెట్‌లు కొనసాగుతున్నాయి. 17 గ్రామ పంచాయతీలలో సుమారు 60 నుండి 70 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలైన పిన్నెల్లి, తురకపాలెం, కొత్తగణేశునిపాడు గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో పోలీసులను ఏర్పాటు చేశారు. మండలం మొత్తం మీద 144 సెక్షన్ కొనసాగుతుంది. ఇప్పటికే ఆయా గ్రామాలలో ప్రచారాలు కూడా పోలీసులు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడే 4వ తేదీన ఎలాంటి ఊరేగింపులు గాని, ర్యాలీలు గాని, సమావేశాలు గాని, బాణసంచా పేల్చటం గాని చేయకూడదని, అలా చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే మండల స్థాయిలో ప్రజాప్రతినిధులకు, ఆయా పార్టీల నాయకులకు సమావేశాలు నిర్వహించి హెచ్చరికలు చేశారు. ఎన్నికల రోజున జరిగిన హింసాత్మక సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా పోలీసు వ్యవస్థ అన్నివిధాల చర్యలు చేపట్టింది.



బెల్లంకొండలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న పిడుగురాళ్ల సీఐ పీవీ ఆంజనేయులు

క్రోసూరు మండలమే కీలకం..

క్రోసూరు, జూన్ 3 : పెదకూరపాడు నియోజక వర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ గెలుపు, ఓటముల్లో క్రోసూరు మండలం కీలకం కానుంది. 2019 ఎన్నికల్లో క్రోసూరు మండలంలో వైసీపీకి 4500 ఓట్లు మెజార్టీ లభించింది. ఈ సారి వారి మెజార్టీని అధికమించి టీడీపీ ఆధిక్యం సాధిస్తుందని టీడీపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పెద్ద గ్రామాలైన దొడ్లేరు, క్రోసూరు గ్రామాల్లో సుమారు 16వేల ఓట్లు ఉన్నాయి. ఈ రెండు గ్రామాలు అధికార వైసీపీకి ఇంత కాలం కంచుకోటలుగా ఉన్నాయి. ఈ రెండు గ్రామాల పై తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సారి ప్రత్యేక దృష్టి సారించారు. రెండు గ్రామాల్లో గతంలో వైసీపీకి మూడువేల వరకు మెజార్టీ లభించగా ఈ సారి తాము ఆధిక్యం సాధిస్తామని, మైనార్టీలు, కాపులు తమ పక్షం వహించారని టీడీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఇతర గ్రామాల్లో కూడా టీడీపీకి వాతావరణం కొంత అనుకూలంగా ఉందని చెప్పవచ్చు. జనసేన ప్రభావం మండలంలోని కొన్ని గ్రామాల్లో అధికంగా ఉంది. మొత్తం మీద క్రోసూరు మండలంలో టీడీపీకి మెజార్టీ లభిస్తే బాష్యం ప్రవీణ్ విజయం ఖాయమని చెప్పవచ్చు.

కొనసాగుతున్న 144 సెక్షన్

మాచర్లటౌన్, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మాచర్ల పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అడిషనల్ ఎస్పీ కే.నాగేశ్వరరావు ఆధ్వర్యాన పోలీసు బందోబస్తు కొనసాగుతోంది. 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ కొనసాగిస్తున్నారు. ఉదయం 10 గంటలకు పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి రింగురోడ్డు, పార్కు సెంటర్ తదితర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ మైక్ అనౌన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. గుంపులుగా తిరగవద్దని, కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెక్‌పోస్టులు, పోలీసు పికెటింగ్ కొనసాగుతోంది.

ఎగ్జిట్ పోల్స్ కూటమికే అనుకూలం

సత్తెనపల్లి, జూన్ 3 : జాతీయ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సైతం కూటమికి అనుకూలంగా వచ్చాయని టీడీపీ నియోజక వర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 4వ తేదీన జరిగే లెక్కింపు ప్రక్రియకు వెళ్ళే ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోపలకువెళ్ళే సమయంలో బ్రీతింగ్ పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోక్‌సభ, శాసన సభ ఓట్ల లెక్కింపులో విజయం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణస్వీకారం చేయబోతు న్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాగించిన అక్రమాలు, అవినీతి ఆ పార్టీకి బుద్ధి చెపుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పాలన్న కసితో ఓటు వేశారన్నారు.

వ్యాపార దుకాణాలు మూత

సత్తెనపల్లి, జూన్ 3 : ఈనెల 4వ తేదీ ఎన్నికల లెక్కింపు సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలో కొనసాగుతున్న 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్‌లో భాగంగా సోమవారం కూడా అన్ని వ్యాపార దుకాణాలను మూసి వేశారు. మెడికల్, కూరగాయలు, పాల దుకాణాలు మాత్రమే పట్టణంలో కొనసాగాయి. పట్టణ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ప్రధాన కూడళ్ళల్లో బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. 5వ తేదీ సాయంత్రం వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు, మరుసటి రోజు వరకు వ్యాపార దుకాణాలు పూర్తిగా మూసి వేయాలని వ్యాపారస్తులకు తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన వారిని కించ పరిచేలా, వారి మనోభావాలను దెబ్బతీసేలా ప్రజలు ఎవ్వరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదన్నారు. యువత ఎన్నికల కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సీఐతో పాటు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, ఇతర సిబ్బంది ఉన్నారు.

చినుకు పడితే దుర్గంధమే !

● చిన్నపాటి వర్షానికే పొంగిపొర్లిన సైడు డ్రెయిన్లు

● దుర్వాసనతో అల్లాడుతున్న పట్టణ వాసులు

● బురదలో వాహనదారుల సర్కస్ ఫీట్లు

మాచర్ల రూరల్, జూన్ 3: ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో సైడు డ్రెయిన్లు పొంగి పొర్లాయి. సైడు కాలువల్లోని చెత్తాచెదారం రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వార్డుల గుండా వెళ్తున్న ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ అధికారులు తూతూమంత్రంగా పారిశుధ్య పనులు చేయడంతో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది.

పట్టణంలోని శ్రీనివాస థియేటర్, పాత వడ్డెర పాలెం, పార్కు సెంటర్, బస్టాండ్ సెంటర్, ఫైర్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఈ దుస్థితి నెలకొంది. నూతన సైడు కాలువల నిర్మాణం చేపట్టకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. డ్రెయిన్లలో చెత్తా చెదారం నిండిపోవడం, పూడికతీత పనులకు నోచుకోక పోవడంతో మురుగునీరు ప్రవహానికి అంతరాయం ఏర్పడి రోడ్లపైనే మురుగంతా పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. పాదాచారులు, వాహనచోదకులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు స్పందించి పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



బస్టాండ్ సెంటర్ వద్ద రోడ్డుపై చేరిన వర్షపునీరు



శ్రీనివాస థియేటర్ వద్ద రోడ్డుపై మురుగు



డ్రెయిన్ పూడిపోవడంతో రోడ్డుపై చెత్తాచెదారం

సంయమనం పాటించండి

● పార్టీ శ్రేణులకు మాచర్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మారెడ్డి పిలుపు



జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్,జూన్ 3: సర్వే ఫలితాలన్నీ కూటమి అభ్యర్థులంతా గెలవబోతున్నారని పేర్కొనడంతో కాడి కిందేసిన ఇతర పార్టీల నేతలు అరాచకాల సృష్టించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కూటమి నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి కవ్వింపులకు ప్రతి స్పందించ వద్దని, సంయమనం పాటించాలని మాచర్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం ఫోన్ ద్వారా ఏజెంట్లతో మాట్లాడుతూ మంగళవారం లెక్కింపు సమయంలో ఏమరుపాటుగా ఉండొద్దన్నారు. చివరి ఓటు లెక్కించేంతవరకు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావొద్దన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరిగినా ఆర్వో దృష్టికి తేవాలని పదే పదే కోరారు. నెలల తరబడి పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు, నేతలు మంగళవారం మధ్యాహ్నాం తీపి కబురు వినబోతున్నారని గట్టి ధీమాతో బ్రహ్మారెడ్డి అన్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమి విజయాన్ని కాంక్షిస్తూ

నీలకంఠేశ్వరునికి రుద్రాభిషేకం



రుద్రాభిషేకం చేయిస్తున్న వేగుంట రాణి

క్రోసూరు, జూన్ 3 : రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు సీఎం కావాలని, పెదకూరపాడు ఎమ్మెల్యేగా భాష్యం ప్రవీణ్ విజయం సాధించాలని కోరుతూ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి వేగుంట రాణి అటవీ ప్రాంతంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామికి సోమవారం రుద్రాభిషేకం చేయించారు. వందలాది మంది తెలుగు మహిళలను సోమవారం ఉదయం వెంట బెట్టుకొని దేవాలయానికి చేరుకున్న ఆమె వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయబద్ధంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. చంద్రబాబు, భువనేశ్వరి, భాష్యం ప్రవీణ్, ఆయన సతీమణి లావణ్య పేరుతో అభిషేకాలు నిర్వహించినట్టు ఆమె చెప్పారు. కొన్ని గంటల్లో రాష్ట్రానికి పట్టిన పీడ విరుగడ కానున్నదని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, ఆయన హయాంలో రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఈ సందర్భంగా భగవంతుడిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. తెలుగు మహిళలందరూ ఆలయంలో వందలాది కొబ్బరి కాయలు కొట్టారు.

గెలుపు పై ఎవరి ధీమా వారిదే..

● ఫలితాల కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రజలు

సత్తెనపల్లి, జూన్ 3 : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే పలు సర్వేసంస్థలు చేపట్టిన ఎగ్జిట్‌పోల్స్ వెలువడటంతో నియోజకవర్గంలో గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గెలుపు తథ్యమని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నమ్మకంతో ఉన్నారు. మండలాలు, గ్రామాల వారీగా తమకు వచ్చే ఆధిక్యతను లెక్క గట్టి 15 వేల ఓట్ల ఆధిక్యతతో విజయం సాధిస్తామని చెపుతున్నారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత, టీడీపీ సూపర్ 6, ఉమ్మడి మేనిఫెస్టో తమకు అనుకూలిస్తాయని నేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యూహాత్మకంగా ఎన్నికల్లో వ్యవహరించారని, మెజార్టీ మరింత పెరిగే అవకాశం ఉందని కొంత మంది నేతలు అంటున్నారు. వైసీపీ నేతలు కూడా తాము గెలుస్తామని చెపుతున్నారు. రెండు పార్టీల గ్రామ స్థాయి నాయకులు పోలింగ్ సరళిని బట్టి తమ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని చెపుతున్నారు. ఓటర్లు మాత్రం తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో ఉంచారు. మరికొన్ని గంటల్లో సస్పెన్స్‌కు తెరపడనుంది. నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రాల వారీగానే ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఏ ఏ బూత్‌లలో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చింది స్పష్టంగా తెలిసి పోతుంది. నియోజక వర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. క్రాస్ ఓటింగ్ పై కూడా ఆసక్తి దాయకంగా ఉండనున్నది. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగటంతో ఈ సారి క్రాస్ ఓటింగ్ అంశం కూడా లెక్కింపులో ఆసక్తి దాయకంగా ఉండనుంది.



శావల్యాపురంలో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది

పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలి

● పల్నాడు జిల్లా ఆశా నోడల్ ఆఫీసర్ సురేష్

శావల్యాపురం, జూన్ 3: పొగత్రాగడం ఆరోగ్యానికి ప్రమాదకరమని, ప్రజలంతా పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలని పల్నాడు జిల్లా ఆషా నోడల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. పొగాకు వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా పొగ తాగడం వలన కలిగే నష్టాలపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ చుట్ట, బీడీ, సిగరెట్, గుట్కా, పాన్‌మసాలా వల్ల ప్రజలు క్యాన్సర్ బారినపడే ప్రమాదముందని, కాబట్టి ప్రజలంతా ధూమపానాన్ని వదిలి ఆరోగ్యంగా ఉండాలన్నారు. పొగాకు తాగడం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్, గుట్కా నమలడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పేగులకు సంబంధించిన క్యాన్సర్‌లు వస్తాయన్నారు. బహిరంగ ప్రదేశాలలో పొగతాగడం చట్టరీత్యా నేరమని, ప్రభుత్వం దానికి ఆరునెలల జైలుశిక్షతో పాటు జరిమానాను కూడా విధిస్తుందన్నారు. పొగతాగడం వలన కలిగే నష్టాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తుందన్నారు. కాబట్టి ప్రాణాంతకమైన పొగాకు ఉత్పత్తులను ప్రజలంతా నిషేధించాలని, క్యాన్సర్ బారినపడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి మాన్యం రాధాకృష్ణన్, హెల్త్‌సూపర్‌వైజర్‌లు ఏడుకొండలు, ఉమాదేవి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

● జిల్లా మలేరియా అధికారి రవీందర్ రత్నాకర్

యడ్లపాడు, జూన్ 3: వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి రవీందర్ రత్నాకర్ సూచించారు. మండలంలోని బోయపాలెం గ్రామ సమీపంలోని విశ్వతేజ స్పిన్నింగ్ మిల్లులో ఇద్దరు చిన్నారులకు మలేరియా సోకిన విషయాన్ని ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా వారిని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా రవీందర్ రత్నాకర్ మిల్లును సోమవారం సందర్శించారు. చిన్నారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్పిన్నింగ్ మిల్లులో పూర్తి స్థాయిలో జ్వర పీడితుల సర్వే నిర్వహించాలని వైద్య శాఖ సిబ్బంది ఆదేశించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయనతో పాటు పీహెచ్‌వో పున్నారావు, ఆరోగ్య పర్యవేక్షకులు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



స్పిన్నింగ్ మిల్లులో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా మలేరియా అధికారి

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



రొంపిచర్లలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్ఐ రవీంద్ర

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ రవీంద్ర

రొంపిచర్ల, జూన్ 3: ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవీంద్ర సోమవారం తెలిపారు. మండలంలోని రొంపిచర్లలో బందోబస్తును పర్యవేక్షించారు. మండలానికి ఒక అడిషనల్ ఎస్పీ, ఒక డీఎస్పీ, ఒక సీఐని కేటాయించారని తెలిపారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా అందుకు సంబంధించిన వారిపై కేసులు బనాయిస్తామన్నారు. వ్యాపారసముదాయాలు మూసివేయాలని ఇప్పటికే పేర్కొన్నామని తెలిపారు. ప్రజలు గుమికూడి ఉండరాదని, పేర్కొన్నారు. ఫలితాల అనంతరం బాణసంచా కాల్చటం, డీజేలు ఏర్పాటు చేయటం వంటివి నిషేధం అని తెలిపారు. ఎవరికి వారు ఫలితాలను వారి వారి గృహాల్లో వీక్షించాలన్నారు.

కౌంటింగ్ సందర్భంగా వాహనాల దారి మళ్లింపు

రొంపిచర్ల, జూన్ 3: జిల్లా కేంద్రమైన నరసరావుపేట సమీపంలోని కాకాని వద్ద గల జేఎన్‌టీయూ కళాశాలలో ఏడు నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కాకాని మీదుగా వెళ్ళే వాహనాలను రొంపిచర్ల రహదారి వైపు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మళ్లించినట్టు ఎస్ఐ రవీంద్ర సోమవారం తెలిపారు. నరసరావుపేట పట్టణ మొదటి గేటు, లింగంగుంట్ల, అట్లూరివారిపాలెం, ఇక్కుర్తి, అన్నవరం గ్రామాల మీదుగా రొంపిచర్ల హైవే చేరుకొని అక్కడి నుంచి సంతమాగులూరు అడ్డరోడ్డు మీదుగా వినుకొండకు వెళ్తాయన్నారు. అదేవిధంగా వినుకొండ వైపు నుంచి వచ్చే వాహనాలు కూడా ఈ రహదారిలోనే వెళ్తాయని తెలిపారు. ఈ సందర్భంగా హైవేపై పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.



శావల్యాపురంలో మలేరియాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాధాకృష్ణన్

మలేరియా రాకుండా జాగ్రత్తలు పాటించాలి

● శావల్యాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి రాధాకృష్ణన్

శావల్యాపురం, జూన్ 3: వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు మలేరియా బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని శావల్యాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి మాన్యం రాధాకృష్ణన్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోగులకు మలేరియా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఎనాఫిలస్ దోమ కుట్టడం ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని, కాబట్టి దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించినపుడే మలేరియా వ్యాధిని నివారించగలమన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మురికికాలువలు, బావులు, కుంటలు, చెరువులు వంటి నీరునిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో కాయిల్స్ వినియోగించాన్నారు. విషజ్వరాల బారినపడిన రోగులు అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్లను సంప్రదించి సకాలంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి చికిత్సకంటే నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్లు ఏడుకొండలు, ఉమాదేవి, స్టాఫ్‌నర్స్ లక్ష్మీప్రసన్న, ల్యాబ్ టెక్నీషియన్‌లు సీతారామయ్య, సతీష్, ఫార్మసిస్ట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఈపూరు శాఖాగ్రంథాలయంలో పుస్తకపఠనం చేస్తున్న విద్యార్థులు

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం

ఈపూరు, జూన్ 3: ఈపూరు శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పుస్తక పఠనం, నీతికథలు చెప్పారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, కళలను వెలికి తీసేందుకు వేసవి శిక్షణ శిబిరాల ద్వారా శిక్షణ ఇస్తే ఆయా కళలలో విజయాలను సాధిస్తారన్నారు.

కరెంట్ కట్.. ఫోన్లు స్విచ్ఛాఫ్ !

● చిన్నపాటి వర్షానికే విద్యుత్ సరఫరా నిలిపివేత

● బయట 144 సెక్షన్.. ఇంట్లో ఉక్కపోత

● అల్లాడుతున్న ప్రజలు

దుర్గి, జూన్ 3: మండల పరిధిలో విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యమో, ప్రకృతి వైపరీత్యమో తెలీదు గానీ చిన్నపాటి గాలులకు, తేలికపాటి వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం షరామామూలై పోయింది. విద్యుత్ శాఖాధికారులకు ఎన్నిమార్లు ఫోన్ చేసినప్పటికీ కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారులు వరకు అందరూ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకొని కూర్చుంటున్నారు. విద్యుత్ మరమ్మతులో భాగంగా ప్రతి శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అధికారులు చిన్నపాటి లోపాలను సరిచేయడంలో అధికారులు వైఫల్యం చెందారని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ విధించడంతో ప్రజలు గృహాలకే పరిమితమయ్యారు. విద్యుత్‌శాఖ అధికారులు రూపంలో ప్రజలకు గట్టి షాక్ తగిలింది.

గెలుపు పై ఎవరి ధీమా వారిదే..

● ఫలితాల కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రజలు


సత్తెనపల్లి, జూన్ 3 : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే పలు సర్వేసంస్థలు చేపట్టిన ఎగ్జిట్‌పోల్స్ వెలువడటంతో నియోజకవర్గంలో గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గెలుపు తథ్యమని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నమ్మకంతో ఉన్నారు. మండలాలు, గ్రామాల వారీగా తమకు వచ్చే ఆధిక్యతను లెక్క గట్టి 15 వేల ఓట్ల ఆధిక్యతతో విజయం సాధిస్తామని చెపుతున్నారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత, టీడీపీ సూపర్ 6, ఉమ్మడి మేనిఫెస్టో తమకు అనుకూలిస్తాయని నేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యూహాత్మకంగా ఎన్నికల్లో వ్యవహరించారని, మెజార్టీ మరింత పెరిగే అవకాశం ఉందని కొంత మంది నేతలు అంటున్నారు. వైసీపీ నేతలు కూడా తాము గెలుస్తామని చెపుతున్నారు. రెండు పార్టీల గ్రామ స్థాయి నాయకులు పోలింగ్ సరళిని బట్టి తమ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని చెపుతున్నారు. ఓటర్లు మాత్రం తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో ఉంచారు. మరికొన్ని గంటల్లో సస్పెన్స్‌కు తెరపడనుంది. నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రాల వారీగానే ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఏ ఏ బూత్‌లలో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చింది స్పష్టంగా తెలిసి పోతుంది. నియోజక వర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. క్రాస్ ఓటింగ్ పై కూడా ఆసక్తి దాయకంగా ఉండనున్నది. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగటంతో ఈ సారి క్రాస్ ఓటింగ్ అంశం కూడా లెక్కింపులో ఆసక్తి దాయకంగా ఉండనుంది.

నేడు ఓట్ల లెక్కింపు

● జేఎన్‌టీయూలో కౌంటింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

● తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

● చిలకలూరిపేట నియోజకవర్గానికి 18 రౌండ్లలో 14 టేబుల్స్‌పై లెక్కింపు



చిలకలూరిపేట నియోజకవర్గ మ్యాప్



జేఎన్‌టీయూ కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

చిలకలూరిపేట, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం నరసరావుపేట కాకాని వద్ద ఉన్న జేఎన్టీయూ కళాశాలలో చిలకలూరిపేట నియోజకవర్గ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మొత్తం 18 రౌండ్లలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఒక్కొక్క రౌండ్లో 14 టేబుల్స్‌పై ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు జరుపుతారు. ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 8:30 గంటలకు ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మంగళవారం ఉదయం మూడో ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఏ టేబుల్ వద్ద ఎవరిని ఓట్ల లెక్కింపులో ఉంచాలో నిర్ణయిస్తారు. ఒక్కొక్క టేబుల్ వద్ద ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్ సూపర్వైజర్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి వీఆర్‌ఏలు బ్యాలెట్ బాక్స్ లను తీసుకుని కౌంటింగ్ గదిలోకి తీసుకువస్తారు. పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించటానికి ప్రత్యేకంగా రెండు టేబుల్స్ ఏర్పాటు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ లెక్కింపు టేబుల్స్ వద్ద చిలకలూరిపేట తహసీల్దార్ జ్వాలా నరసింహం, పార్లమెంటుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు వద్ద రిటర్నింగ్ అధికారి నారదముని ఇన్చార్జులుగా వ్యవహరిస్తారు. కౌంటింగ్ ఏజెంట్లకు ఇప్పటికే గుర్తింపు కార్డులు జారీ చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు లెక్కింపు కేంద్రంలోకి సెల్‌ఫోను, ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్, పెన్ను, పేపరు తీసుకువెళ్లడానికి వీలులేదు. పెన్ను,పేపర్ అధికారులే అందచేస్తారు.

సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో ఫలితం

చిలకలూరిపేట నియోజకవర్గంలో మొత్తం 2,26,646 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,92,649 మంది ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇవికాక పోస్టల్ బ్యాలెట్లు 2,223, హోమ్ ఓటర్లు156 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేశారు. ఈవీఎంలలో ఈ 25 మంది అభ్యర్థులకు కేటాయించిన గుర్తులతో పాటు నోటా కూడా ఉంటుంది. సాయంత్రం 3గంటల ప్రాంతానికి చిలకలూరిపేట ఫలితం వెలువడే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. గంటకు మూడు రౌండ్ల చొప్పున ఓట్ల లెక్కింపు జరగవచ్చునని అంచనా. అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాలు కంటే ముందుగా అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడతాయని అంచనాగా ఉంది.

ఓట్ల లెక్కింపు జరిగేది ఇలా

ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు 1వ నెంబర్ పోలింగ్ బూత్ నుంచి ప్రారంభమవుతుంది. మొదటి రౌండ్‌లో 1 నుంచి 14 పోలింగ్ కేంద్రం వరకు అంటే సాతులూరు నుంచి అమీన్‌సాహెబ్‌పాలెం వరకు ఉన్న పోలింగ్ బూత్‌ల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 2వ రౌండ్‌లో గణపవరం లోని 15వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి 28వ నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు ఉంటుంది. 3వ రౌండ్‌లో గణపవరంలోని 29వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి తూబాడులోని 42వ నంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు ఉంటుంది. 4వ రౌండ్ లో 43వ నంబర్ పోలింగ్ కేంద్రమైన తూబాడు నుంచి 56 నంబర్ పోలింగ్ కేంద్రం ఉన్న చిరుమామిళ్ల వరకు లెక్కింపు ఉంటుంది.

5వ రౌండ్‌లో చిరుమామిళ్లలోని 57వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి యడ్లపాడు మండలం లింగారావుపాలెంలోని 70వ నంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు కొనసాగుతుంది. 6వ రౌండ్‌లో లింగారావుపాలెం గ్రామంలోని 71 వ నంబరు పోలింగ్ కేంద్రం నుంచి 84వ నంబరు పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు ఉంటుంది. 7వ రౌండ్‌లో ఉన్నవలోని 85 నెంబర్ పోలింగ్ కేంద్రం నుంచి తిమ్మాపురం లోని 98 నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. 9వ రౌండ్‌లో సందెపూడిలోని 113వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి పసుమర్రు గ్రామంలోని 126 నంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. 10వ రౌండ్‌లో పసుమర్రులోని 127 నుంచి పట్టణంలోని పోలిరెడ్డి పాలెంలో ఉన్న 139 నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. 11వ రౌండ్‌లో పండరీపురంలోని కృష్ణనగర్‌లో ఉన్న 140వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి డైక్‌మన్‌నగర్‌లో ఉన్న 153వ నంబర్ పోలింగ్ కేంద్రం వరకు కొనసాగుతుంది. 12వ రౌండ్‌లో కుమ్మరికాలనీలోని 154నుంచి శారదా హైస్కూల్ వద్ద ఉన్న 166 నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 13వ రౌండ్‌లో శారదా హైస్కూలులో ఉన్న 167నుంచి ఎస్ఎంపీ స్కూలులోని 180వ నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపుచేస్తారు. 14వ రౌండ్‌లో ఎస్ఎంపీ స్కూలులోని 181వ పోలింగ్ కేంద్రం నుంచి బీఎంఎం ఆర్‌ఆర్ స్కూలులోని 194వ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు ఉంటుంది. 15వ రౌండ్‌లో కొమరవల్లిపాడులోని ఎం.వి.ఆర్ ఎంపీఎల్ స్కూలులోని 195వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి కావూరులోని 208 నంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. 16వ రౌండ్‌లో కావూరులోని 209 పోలింగ్ కేంద్రం నుంచి యడవల్లిలోని 222 పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. 17వ రౌండ్‌లో మద్దిరాలలోని 223 పోలింగ్ కేంద్రం నుంచి మురికిపూడిలోని 236 పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు ఉంటుంది. 18వ రౌండ్‌లో మురికిపూడిలోని 237వ నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి తాతపూడిలోని 239వ నెంబర్ పోలింగ్ కేంద్రం వరకు లెక్కింపు జరుగుతుంది. చివరి రౌండ్‌లో మురికిపూడి, తాతపూడి గ్రామాలకు చెందిన కేవలం మూడు పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపు మాత్రమే ఉంటుంది.

పట్టణ ఓటర్ల పైనే అభ్యర్థుల భవిష్యత్తు

చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనమైన గణపవరం, పసుమర్రు గ్రామాలను మినహాయిస్తే పట్టణ పరిధిలో 132వ పోలింగ్ కేంద్రం నుంచి ప్రారంభమై 205 నంబర్ పోలింగ్ కేంద్రం వరకు అర్బన్ ఓటర్లు ఉన్నారు. పట్టణ పరిధిలో ఉన్న ఈ 74 పోలింగ్ కేంద్రాల్లో ఓట్ల మెజారిటీ ఆధారంగానే అభ్యర్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీకి నియోజకవర్గంలో 8,301 ఓట్ల ఆధిక్యత రాగా కేవలం పట్టణంలోనే వైసీపీకి 7,880 ఓట్ల ఆధిక్యత లభించింది.



నరసరావుపేటలో పోలీసుల ఆంక్షలతో మూసివేసిన దుకాణాలు

పోలీసుల ఆంక్షలతో ప్రజలకు ఇక్కట్లు

● కర్ఫ్యూను తలపిస్తున్న పలు వీధులు

చిలకలూరిపేట, జూన్ 3: ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరగనున్న నేపథ్యంలో పట్టణంలో పోలీసుల ఆంక్షలతో ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. పట్టణంలోని దుకాణాలన్నింటినీ పోలీసులు మూసివేయించారు. కూరగాయలు దొరక్క ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. ఐతే శాంతి భద్రతల పరిరక్షణకై పల్నాడు జిల్లాలో ఇటువంటి ఆంక్షలు ఎదుర్కొనక తప్పదన్న ఉద్దేశంతో పోలీసులు ఉన్నారు. పోలీసులు పలు వాహనాల్లో పట్టణమంతా లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రజలెవ్వరూ రోడ్లపై తిరగరాదని ప్రచారం చేశారు. 144వ సెక్షన్ అమల్లో ఉన్నదని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల ఆంక్షల కారణంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయింది. దుకాణాల మూసివేత కారణంగా వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. పట్టణంలో అప్రకటిత కర్ఫ్యూను తలపించింది. పట్టణంలో టీ దుకాణాలతో సహా ఎటువంటి దుకాణాలను పోలీసులు తెరవనీయలేదు. మెడికల్ షాపులు మాత్రం తెరచిఉంచారు. మద్యం దుకాణాలను కూడా రోజంతా మూసివేయించారు. మంగళవారం కూడా ఈ ఆంక్షలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు. రోడ్లపై జనసంచారం పూర్తిగా తగ్గిపోయి రోడ్డు బోసిపోయాయి.



చిలకలూరిపేటలో జనసంచారం లేని కూడలి



చిలకలూరిపేటలో మూసివేసిన దుకాణాలతో బోసిపోయిన వీధులు

ఆఖరి సర్వసభ్య సమావేశానికి డుమ్మా

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

శావల్యాపురం, జూన్ 3: గడిచిన మూడేళ్లపాటు ఎన్నిసార్లు సర్వసభ్య సమావేశాలు నిర్వహించినా సగంమంది కూడా హాజరుకాని ప్రజాప్రతినిధులు చిట్టచివరి సమావేశానికీ గైర్హాజరయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం నిర్వహించి మూడునెలలు గడుస్తుండడంతో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ సర్వసభ్య సమావేశాన్ని తూతూమంత్రంగానే నిర్వహించి గంటలోనే ముగించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటిని త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేసేందుకు ప్రభుత్వం సర్వసభ్య సమావేశాలను నిర్వహిస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం అసలు సమావేశాల వైపునకే రాకుండా ప్రజాసమస్యలను గాలికొదిలేస్తున్నారు. మండలంలోని 15గ్రామ పంచాయతీలలో 15మంది సర్పంచ్‌లు, 11మంది ఎంపీటీసీలు ఉండగా వారిలో కేవలం ఆరుగురు సర్పంచులు ఆరుగురు ఎంపీటీసీలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీడీవో కొర్రపాటి కవితాచౌదరి మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులంతా ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించి గ్రామాలను అభివృద్ధిపథంలో తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధి హామీ ఏపీవో రామారావు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాబోతున్నందున గ్రామాల్లో మొక్కల పెంపకంపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటేందుకు సన్నద్ధం కావాలన్నారు.

హెల్త్‌సూపర్‌వైజర్ ఏడుకొండలు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్నందున సీజనల్‌వ్యాధులు రాకుండా ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతలను పాటించాలన్నారు. జడ్పీటీసీ పారా హైమావతి, వైస్ ఎంపీపీలు చెన్నంశెట్టి రంగారావు, నంబూరి ప్రభావతి, మండల కోఆప్షన్‌మెంబర్ దూదేకుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుహాసిని



శావల్యాపురంలో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది

పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలి

● పల్నాడు జిల్లా ఆషా నోడల్ ఆఫీసర్ సురేష్

శావల్యాపురం, జూన్ 3: పొగత్రాగడం ఆరోగ్యానికి ప్రమాదకరమని, ప్రజలంతా పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలని పల్నాడు జిల్లా ఆషా నోడల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. పొగాకు వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా పొగతాగడం వలన కలిగే నష్టాలపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ చుట్ట, బీడీ, సిగరెట్, గుట్కా, పాన్‌మసాలా వల్ల ప్రజలు క్యాన్సర్ బారినపడే ప్రమాదముందని, కాబట్టి ప్రజలంతా ధూమపానాన్ని వదిలి ఆరోగ్యంగా ఉండాలన్నారు. పొగాకు తాగడం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్, గుట్కా నమలడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పేగులకు సంబంధించిన క్యాన్సర్‌లు వస్తాయన్నారు. బహిరంగ ప్రదేశాలలో పొగతాగడం చట్టరీత్యా నేరమని, ప్రభుత్వం దానికి ఆరునెలల జైలుశిక్షతో పాటు జరిమానాను కూడా విధిస్తుందన్నారు. పొగతాగడం వలన కలిగే నష్టాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తుందన్నారు. కాబట్టి ప్రాణాంతకమైన పొగాకు ఉత్పత్తులను ప్రజలంతా నిషేధించాలని, క్యాన్సర్ బారినపడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి మాన్యం రాధాకృష్ణన్, హెల్త్‌సూపర్‌వైజర్‌లు ఏడుకొండలు, ఉమాదేవి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



స్పిన్నింగ్ మిల్లులో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా మలేరియా అధికారి

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

● జిల్లా మలేరియా అధికారి రవీందర్ రత్నాకర్

యడ్లపాడు, జూన్ 3: వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి రవీందర్ రత్నాకర్ సూచించారు. మండలంలోని బోయపాలెం గ్రామ సమీపంలోని విశ్వతేజ స్పిన్నింగ్ మిల్లులో ఇద్దరు చిన్నారులకు మలేరియా వ్యాపించిన విషయాన్ని ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా వారిని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా రవీందర్ రత్నాకర్ మిల్లును సోమవారం సందర్శించారు. చిన్నారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్పిన్నింగ్ మిల్లులో పూర్తిస్థాయిలో జ్వర పీడితుల సర్వే నిర్వహించాలని వైద్య శాఖ సిబ్బంది ఆదేశించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయనతో పాటు పీహెచ్‌వో పున్నారావు, ఆరోగ్య పర్యవేక్షకులు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

డ్రోన్ నిఘా నీడలో మాచర్ల

మాచర్ల రూరల్, జూన్ 3: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజైన మంగళవారం మాచర్ల నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రోన్ కెమెరాతో మాచర్ల పట్టణాన్ని జల్లెడ పట్టనున్నారు. పట్టణ పరిధిలో ఏ మూలన ఏం జరిగినా పసిగట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 80 మీటర్ల ఎత్తులో ఈ డ్రోన్‌లో తిరుగుతూ ఫోటోలు, వీడియోలు తీస్తూ ఎప్పటికప్పుడు సమాచారం అందించనుంది. సోమవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పట్టణ సీఐ బొప్పన బ్రహ్మయ్య ఆధ్వర్యాన డ్రోన్ ట్రయిల్ రన్ నిర్వహించారు. అలాగే పట్టణంలో వజ్ర వాహనం సిద్ధంగా ఉంచారు. ఊహించని పరిణామాలు జరిగి అదుపు చేయాల్సి వస్తే వజ్ర వాహనం ద్వారా స్మోక్ గన్స్, రబ్బర్ బుల్లెట్లు, వీడియోగ్రఫీ ద్వారా చర్యలు చేపట్టనున్నారు. అలాగే ఆక్టోపస్, సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసు బలగాలు సుమారు 1000 మంది దాకా అందుబాటులో ఉన్నాయి. ఒక ఏఎస్పీస్థాయి అధికారితోపాటు నలుగురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు నిరంతరం నిఘా పర్యవేక్షించనున్నారు.



డ్రోన్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

కారంపూడి: కారంపూడి పట్టణమంతా సీసీ కెమెరా నిఘాలో ఉందని ఎస్ఐ అమీర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజైన మంగళవారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌తోపాటు 30 యాక్ట్ అమలు చేస్తున్నామన్నారు. నలుగురు అంతకంటే ఎక్కువగా గుమికూడవద్దన్నారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం రాత్రి వరకు కారంపూడి పట్టణంలో రెస్టారెంట్లు, హోటళ్ళు, లాడ్జీలు మూసివేయాలన్నారు. పట్టణంలో బహిరంగ భోజనాలు, సంబరాలు చేయకూడదన్నారు. లాడ్జిల్లో, కల్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదన్నారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, బాణాసంచా కాల్చడం చేయవద్దన్నారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మురుగు కాలువల్లో పూడికతీత

బొల్లాపల్లి, జూన్ 3: మండలంలోని కనమలచెరువు గ్రామంలో పూడికతీత పనులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పరిశీలించారు. గత 15 రోజుల నుంచి గ్రామంలో సీసీ డ్రెయిన్స్ పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రానున్న వర్షాకాలంలో గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడకూడదని చిన్న ప్రొక్లైనర్‌తో పూడికతీత పనులు గ్రామంలో చేపట్టారు. కొన్నాళ్ళుగా కాలువలు పూడిపోయి మురుగునీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తుండటంతో అధికారులు చొరవ తీసుకొని గ్రామంలో డ్రెయినేజ్ పనులు చేయిస్తున్నారు.

సంయమనం పాటించండి

● మాచర్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మారెడ్డి



మాచర్లటౌన్,జూన్ 3: సర్వే ఫలితాలన్నీ కూటమి అభ్యర్థులంతా గెలవబోతున్నారని పేర్కొనడంతో కాడి కిందేసిన ఇతర పార్టీల నేతలు అరాచకాల సృష్టించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కూటమి నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి కవ్వింపులకు ప్రతి స్పందించ వద్దని, సంయమనం పాటించాలని మాచర్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం ఫోన్ ద్వారా ఏజెంట్లతో మాట్లాడుతూ మంగళవారం లెక్కింపు సమయంలో ఏమరుపాటుగా ఉండొద్దన్నారు. చివరి ఓటు లెక్కించేంతవరకు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావొద్దన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరిగినా ఆర్‌వో దృష్టికి తేవాలని పదే పదే కోరారు. నెలల తరబడి పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు, నేతలు మంగళవారం మధ్యాహ్నం తీపి కబురు వినబోతున్నారని గట్టి ధీమాతో బ్రహ్మారెడ్డి అన్నారు.